


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## ధర్మయుద్ధంలో రైతులదే గెలుపు

- బాబు పాలనాదక్షతతో అద్భుత రాజధాని ఖాయం
- ప్రధాని మోదీ సహకారానికి ధన్యవాదాలు
- 'అమరావతి' సభలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

8



2

# అమరావతి ఒక శక్తి

*వికసిత్ భారత్‌కు ఇదొక గ్రోత్ ఇంజన్*



- రాజధాని నిర్మాణానికి కేంద్రం సంపూర్ణ సహకారం
- రూ.60వేల కోట్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టాం...
- స్వప్న సాకారం ఖాయమన్న భావన కలుగుతోంది
- చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు
- దేశంలో టెక్నాలజీకి కొత్త బాటలు వేసింది బాబే
- పెద్ద ప్రాజెక్టులు చేపట్టడం ఆయనకే సాధ్యం
- చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో ప్రగతి పరుగులు
- ఆధునిక, అధునాతన ప్రదేశ్ కావడం ఖాయం
- భారత్ బలమంటే ఆయుధాలే కాదు, ఐకమత్యం కూడా
- 'అమరావతి' సభలో ప్రధాని నరేంద్ర మోదీ ఉవాచ
- విశాఖలో నిర్వహించే యోగా డేకు హాజరవుతానని హామీ


# రాష్ట్రం తలెత్తుకునేలా రాజధాని

*అమరావతి పనుల పునఃప్రారంభ సభలో సీఎం చంద్రబాబు*

- ప్రతి ఒక్కరూ 'నా రాజధాని' అనుకునేలా అమరావతి
- రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా నిర్మాణం
- అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి మా సిద్ధాంతం
- రాజధాని ప్రారంభోత్సవం కూడా మోదీ చేతుల మీదనే..

3

- మోదీ నాయకత్వంలో బలమైన భారత్ ఆవిష్కృతం...
- ప్రపంచ ఆర్థిక శక్తిగా దేశం ఎదుగుతోంది..
- పహల్గాం దాడి ఘటనతో మోదీలో ఆవేదన చూశాను
- దేశం కోసం ప్రధాని తీసుకునే నిర్ణయాలకు ఏపీ మద్దతు



## ధన్యవాదాలు మోదీజీ

- మీ రాక మాకు కొత్త ఉషోదయం
- సీఎం చంద్రబాబు ఎమోషనల్ ట్వీట్

8

## హమ్ ఆప్ కే సాత్ హై!

- ఉగ్రవాదంపై పోరులో వెంటుంటామన్న చంద్రబాబు
- కులగణనపై మీ నిర్ణయం గొప్పదంటూ ప్రశంస
- భారత్ మాతాకీ జై అంటూ చంద్రబాబు నినాదం
- ముఖ్యమంత్రి నినాదంతో శృతి కలిపిన ప్రధాని మోదీ

5




## రాజధానిలో క్వాంటమ్ వ్యాలీ

- వచ్చే ఏడాది జనవరి 1న అమరావతిలో ప్రారంభం
- ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ
- 'క్యూబిట్ హెరాన్ ప్రాసెసర్' కలిగిన 'క్వాంటం సిస్టం-2' ఏర్పాటు
- ఇది భారత్‌లోనే అత్యంత శక్తివంతమైన క్వాంటమ్ కంప్యూటర్
- క్వాంటమ్ విప్లవానికి నాయకత్వం వహిస్తాం: సీఎం చంద్రబాబు

4



## పిలిచినా రావా!

యువనేత లోకేశ్‌ను ప్రేమగా నిలదీసిన ప్రధాని

8

## అమరావతి ఇక అన్‌స్టాపబుల్

- చంద్రబాబుపై కక్షతో రాజధానిని చంపాలని చూశారు
- ఆపడానికి, పీకడానికి అమరావతి ఎవరి ఇంట్లో పెరటి మొక్కకాదు
- ఇక మనకు తిరుగులేదు...అభివృద్ధి పరుగులే
- రాష్ట్ర ప్రజల కోరికలన్నీ ప్రధాని మోదీ తీరుస్తున్నారు
- కులగణనతో వెనుకబడిన వర్గాల దశాబ్దాల కల సాకారం
- మోదీ దెబ్బకు పాకిస్థాన్ దిమ్మతిరగడం ఖాయం
- అమరావతి రీస్టార్ట్ సభలో విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్

6




# అమరావతి ఒక శక్తి

- విక‌సిత్ భార‌త్‌కు ఇదొక గ్రోత్ ఇంజన్
- రాజధాని నిర్మాణానికి కేంద్రం సంపూర్ణ సహకారం
- 60వేల కోట్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టాం...
- స్వప్న సాకారం ఖాయమన్న భావన కలుగుతోంది
- చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు
- దేశంలో టెక్నాలజీకి కొత్త బాటలు వేసింది బాబే
- పెద్ద ప్రాజెక్టులు చేపట్టడం ఆయనకే సాధ్యం
- చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో ప్రగతి పరుగులు
- ఆధునిక, అధునాతన ప్రదేశ్ కావడం ఖాయం
- భారత్ బలమంటే ఆయుధాలే కాదు, ఐకమత్యం కూడా
- 'అమరావతి' సభలో ప్రధాని నరేంద్ర మోదీ ఉవాచ
- విశాఖలో నిర్వహించే యోగా డేకు హాజరవుతానని హామీ

అమరావతి (చైతన్య రథం): అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఇది శుభ సంకేతమన్నారు. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలని ప్రధాని ఆకాంక్షించారు. అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్న ప్రధాని.. రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని ఉద్ఘాటించారు. అమరావతి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. తన ప్రసంగాన్ని తెలుగులో మొదలు పెట్టిన ఆయన.. "దుర్గాభవానీ కొలువైన ఈ పుణ్య



భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది" అన్నారు. తన ప్రసంగం మధ్యమధ్యలో తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు.

## చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు

"టెక్నాలజీ నాతో మొదలైనట్టు చంద్రబాబు ప్రశంసించారు. నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారుల్ని పంపించి హైదరాబాద్ ఐటీ అభివృద్ధిని అధ్యయనం చేయించా. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా.. త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. పెద్దపెద్ద పనుల్ని చేపట్టి పూర్తి చేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశా. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచింది. అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరించింది. ఇప్పుడూ అమరావతి అభివృద్ధికి కేంద్రం సహకారం కొనసాగుతుంది. అమరావతిలో అన్నిరకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు అందిస్తుంది" అన్నారు.

## పవన్‌జీ.. ఇది మనమే చేయాలి..

"ఎన్టీఆర్... వికసిత ఏపీ కోసం కలలుగన్నారు. మనందరం కలిసి ఆయన కలల్ని నిజం చేయాలి. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలి. పవన్ కల్యాణ్ ఇది మనం చేయాలి. మనమే చేయాలి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచింది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ.వేల కోట్లు సాయం చేస్తోంది. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నప్పుడు నాకు కనబడుతున్నది ఒక్క నగరం మాత్రమే కాదు. ఒక స్వప్నం సాకారాం కాబోతోందనే భావన కలుగుతోంది. దాదాపు రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశా. ఇవి కేవలం కాంక్రీటు నిర్మాణాలు కాదు. ఏపీ ప్రగతి, ఆశలు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదులు. వీరభద్ర స్వామి, అమరలింగేశ్వరస్వామి, తిరుపతి వెంకటేశ్వరస్వామికి పాదాలకు నమస్కరిస్తూ ఏపీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు, చంద్రబాబు, పవన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నా" అన్నారు.

"ఇంద్రలోకం రాజధాని అమరావతి. ఇప్పుడు ఏపీ రాజధాని పేరు కూడా అమరావతే. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. ఏపీని ఆధునికప్రదేశ్, అధునాతనప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతి. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి. యువత కలలు సాకారమయ్యే రాజధానిగా ఈ నగరం ఎదుగుతుంది. ఐటీ, ఏఐ సహా అన్ని రంగాలకూ అమరావతి గమ్యస్థానంగా మారుతుంది. హరితశక్తి, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి మారుతుంది. అమరావతిలో మౌలికవసతుల కల్పనకు కేంద్ర సహకరిస్తుంది" అని చెప్పారు.

## కనెక్టివిటీకి కొత్త అధ్యాయం..

"ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుంది. రైల్వే ప్రాజెక్టులతో ఒక జిల్లానుంచి మరో జిల్లాకు, మరో రాష్ట్రానికి అనుసంధానం పెరుగుతుంది. ఈ అనుసంధానం తీర్థయాత్రలకు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలకు రైల్వేబడ్జెట్ రూ.900 కోట్లలోపే ఉండేది. ఇప్పుడు కేవలం ఏపీకే రూ.9వేల కోట్ల రైల్వే నిధులు ఇచ్చాం. ఏపీకి గతంకంటే పది రెట్లు అధికంగా నిధులు కేటాయించాం. గత పదేళ్లలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జ్లు, అండర్‌పాస్‌లు నిర్మించాం. వందేభారత్, అమృత్ భారత్ రైళ్లు కేటాయించాం. ఏపీలో 70కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నాం. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాజెక్టులవల్ల వేలమంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రైతు వికాసానికి కేంద్రం ప్రత్యేకంగా కృషిచేస్తోంది. రైతులకు పథకాలు, పరిహారం కింద రూ.17 వేల కోట్లు సాయం చేశాం. పోలవరం త్వరగా పూర్తి చేసేందుకు కలిసి పనిచేస్తాం. ప్రతి ఎకరానికీ నీరు ఇచ్చేందుకు కృషిచేస్తాం" అని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.

"పలు అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అంటూ.. వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే పేదలు, యువత అభివృద్ధి చెందాలన్నారు. వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే మహిళలు, కార్మికులు అభివృద్ధి చెందాలన్నారు. ఈ నాలుగు వర్గాలు నాలుగు స్తంభాలు లాంటివారని మోదీ వ్యాఖ్యానించారు. రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. నాగాయలంకలో టెస్టింగ్ రేంజ్.. దుర్గామాతలాగా భారత రక్షణ రంగానికి శక్తినిస్తుంది. శ్రీహరికోట నుంచి ప్రయోగించే ప్రతి రాకెట్ కోట్లాది భారతీయులకు గర్వకారణం. భారత శక్తి అంటే కేవలం మన ఆయుధాలే కాదు.. మన ఐక్యత కూడా. విశాఖలో యునిటీమాల్ అభివృద్ధి చేస్తున్నాం" అని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

## విశాఖలో యోగా డేకు హాజరవుతా

"విశాఖలో జూన్ 21న జరగనున్న యోగా డేలో పాల్గొంటాను. నన్ను ఆహ్వానించి నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాల. మన యోగాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉంది. వచ్చే 50 రోజులూ ఏపీలో యోగాకు అనుకూల వాతావరణం కల్పించాలి. ఏపీలో కలలు కనేవాళ్ల సంఖ్య తక్కువేం కాదు. ఆ కలల్ని నిజం చేసేవారి సంఖ్యా తక్కువకాదు. ఏపీ సరైన మార్గంలో నడుస్తోంది. సరైన వేగంతో ముందుకెళ్తుంది. దీన్ని కొనసాగించాలి. మూడేళ్లలో అమరావతి పనుల్ని పూర్తి చేస్తామని సీఎం అన్నారు. ఆ పనులు పూర్తయ్యాక ఏపీ జీడీపీ ఏస్థాయికి వెళ్తుందో నేను ఊహించగలను. అది ఏపీ రాష్ట్రం చరిత్ర గతిని మార్చబోతోంది. ఏపీ అభివృద్ధిలో మీ భుజంతో నా భుజం కలిపి పనిచేస్తాను. అందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు" అని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. సమావేశంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులు కె రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఉప ముఖ్యమంత్రి కె పవన్‌కళ్యాణ్, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, పి నారాయణ, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, సీఎస్ కె.విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్త, పలువురు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, రాజధానిసహా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చైతన్యరథం

# రాష్ట్రం తలెత్తుకునేలా రాజధాని

- ప్రతి ఒక్కరూ 'నా రాజధాని' అనుకునేలా అమరావతి
- రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా నిర్మాణం
- అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి మా సిద్ధాంతం
- రాజధాని ప్రారంభోత్సవం కూడా మోదీ చేతుల మీదనే..
- మోదీ నాయకత్వంలో బలమైన భారత్ ఆవిష్కృతం...
- ప్రపంచ ఆర్థిక శక్తిగా దేశం ఎదుగుతోంది..
- పహల్గాం దాడి ఘటనతో మోదీలో ఆవేదన చూశాను
- దేశం కోసం ప్రధాని తీసుకునే నిర్ణయాలకు ఏపీ మద్దతు
- అమరావతి పనుల పున:ప్రారంభ సభలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): ఏపీ కలల రాజధాని అమరావతి కేవలం నగరం మాత్రమే కాదు.. ఐదు కోట్లమంది ప్రజల సెంటిమెంట్ అని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, ఆశలు, ఆకాంక్షలకు ఈ నగరమే ప్రతిరూపమన్నారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా 29 వేలమంది రైతులు ఏకంగా 34వేల ఎకరాల భూమిని రాజధానికి పూలింగ్ కింద ఇచ్చారంటే.. దేశానికే కాదు.. ప్రపంచానికే ఇదో చరిత్ర అన్నారు. అలాంటి అమరావతి నగర నిర్మాణం తలపెడితే.. గత ఐదేళ్లలో ఎలాంటి విధ్వంసం జరిగిందో చూశామన్నారు. అద్భుత రాజధాని నిర్మాణం తలపెడితే.. తరువాత వచ్చిన ప్రభుత్వం విధ్వంసం చేసిందని, నాటి ప్రభుత్వ దమనకాండపై రైతులు, రైతుకూలీలు, మహిళలు తిరుగులేని పోరాటం చేశారని గుర్తు చేశారు. ఈ సమయంలో జరిగిన న్యాయ పోరాటంలో న్యాయస్థానాలు అమరావతిని బతికించాయని అంటూ.. 2024 ఎన్నికల్లో ఏకపక్షంగా ఇచ్చిన ప్రజాతీర్పుతో అమరావతి మళ్లీ ఊపిరిపోసుకుందని భావోద్వేగంతో ప్రకటించారు. 10 నెలల్లో సవాళ్లను అధిగమించి, కేంద్ర సహకారంతో, మోదీజీ ఆశీస్సులతో అమరావతి నిర్మాణాలను పట్టాలెక్కించామని చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. నేడు మోదీ చేతుల మీదుగా అమరావతి పనులను రీస్టార్ట్ చేస్తున్నామని, రాష్ట్రంలో ప్రతి పౌరుడు సగర్వంగా 'నా రాజధాని అమరావతి' అని చెప్పుకునేలా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. '2015లో మీ చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన రాజధానిని విధ్వంసం చేశారు... మళ్లీ నేడు మీ చేతుల మీదుగా పనులు ప్రారంభించాం... రేపు మీరే మళ్లీ అమరావతి ప్రారంభోత్సవం చేయాలని కోరుతున్నా'మని ప్రజల కరతాళ ధ్వనుల మధ్య చంద్రబాబు ప్రకటించారు. 'ఒకే రోజు రూ.49,000 కోట్ల విలువైన 74 పనులకు శంకుస్థాపన చేసుకున్నాం. వీటికి అదనంగా రూ.5,028 కోట్లతో చేపట్టే 9 కేంద్ర ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అలాగే రూ.3,680 కోట్లతో నిర్మాణం పూర్తిచేసుకున్న 8 జాతీయ రహదారులను ప్రధాని ఈ రోజు ప్రారంభించారు. మరో రూ.254 కోట్లతో నిర్మించిన 3 రైల్వే ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. అమరావతి, కేంద్ర ప్రాజెక్టులు కలిపి మొత్తం రూ.57,962 కోట్ల విలువైన 94 ప్రాజెక్టులకు ఈరోజు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు జరిగాయని సీఎం చంద్రబాబు వివరించారు.

## వరల్డ్ క్లాస్ క్యాపిటల్

'బ్లూ అండ్ గ్రీన్ సిటీగా అమరావతి ఉంటుంది. 30శాతం పచ్చదనం, జలవనరులతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతాం. నవ నగరాలు రాజధానిలో భాగంగా ఉంటాయి. రాజధాని నిర్మాణానికి ప్రధాని మోదీ పలు సూచనలు చేశారు. వాటిని అమలుచేస్తాం. ఇన్నర్ రింగ్‌రోడ్, అవుటర్ రింగ్‌రోడ్, వెల్ ప్లాన్డ్ సిటీగా, భవిష్యత్ నగరంగా అమరావతి ఉంటుంది. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టుతో అన్ని ప్రపంచ దేశాలకు కనెక్టివిటీ పెంచుతాం. ప్రపంచస్థాయి సంస్థల ఏర్పాటుతో అమరావతి హెల్త్, ఎడ్యుకేషన్ హబ్‌గా ఉండబోతోంది. మోదీ సూచించిన జపాన్ మియావాకీ తరహా పచ్చదనం పెంచే విధానాన్ని అమలు చేస్తాం. యుటిలిటీస్ న్నీ వయాడక్ట్ పద్ధతిలో అందిస్తాం. గ్రీన్ ఎనర్జీతో పర్యావరణ అనుకూలంగా రాజధాని ఉంటుంది. ఇన్ లాండ్ వాటర్ వేస్ట్, సైక్లింగ్ ట్రాక్స్, డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టం, వాకింగ్ పాత్ తీసుకువస్తాం. ఎక్స్‌ఎల్‌ఆర్ఐ బిజినెస్ స్కూల్, గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తాం' అని చంద్రబాబు అమరావతి స్వరూపం ఎలా ఉండబోతోందో క్లుప్తంగా వివరించారు.

## క్వాంటం వ్యాలీగా అమరావతి

భారత ప్రభుత్వం 2023లో నేషనల్ క్వాంటం మిషన్‌ను ప్రారంభించింది. మోడీజీ ఆలోచన నుండి ప్రేరణ పొంది... అమెరికాకు సిలికాన్ వ్యాలీలాగా అమరావతిని క్వాంటం వ్యాలీగా మార్చడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని చంద్రబాబు వివరించారు. భారత ప్రభుత్వంతోపాటు, టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీవంటి కంపెనీలు ఇందులో పాల్గొంటున్నాయి. అప్పటి ప్రధాని వాజ్‌పేయి మద్దతుతో హైదరాబాద్‌లో ఒక హైటెక్ నగరాన్ని నిర్మించాము. ఈరోజు మోడీజీ మద్దతుతో అమరావతిని క్వాంటం వ్యాలీగా మారుస్తామని చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

## అభివృద్ధి వికేంద్రీకరణ మన సిద్ధాంతం

రాజధాని మాత్రమే కాదు... 26 జిల్లాల్లో ప్రతీ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం. అభివృద్ధి వికేంద్రీకరణ చేపడతాం. 2014-19 మధ్య కేంద్ర ప్రభుత్వ సంస్థలను అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేశాం. కేంద్ర సహకారంతో 2027నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం. రాష్ట్రంలో నదులు అనుసంధానించి ప్రతి ఎకరాకూ నీళ్లిస్తామని చంద్రబాబు ప్రకటించారు.

## నాలెడ్జ్, ఫైనాన్సియల్ క్యాపిటల్ విశాఖ

'కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు మొదలయ్యాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నిలబెట్టేందుకు కేంద్రం రూ.11,440 కోట్లు ప్యాకేజ్ ప్రకటించింది. గూగుల్, టీసీఎస్‌వంటి దిగ్గజ ఐటీ కంపెనీలు విశాఖకు వస్తున్నాయి. రూ.1.43 లక్షల కోట్లతో అర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ఫ్యాక్టరీని అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు చేయబోతున్నా'మని చంద్రబాబు అన్నారు.

## రాయలసీమ దశ మారుతోంది

'వెనుకబడిన రాయలసీమపై మరింత ఫోకస్ పెట్టాం. కేంద్ర మద్దతు కోరుతున్నాం. సీమలో డిఫెన్స్ సంస్థలు, కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రధాని సాయం కోరుతున్నాం. లేపాక్షి-ఓర్వకల్ కారిడార్‌లో ఏరోస్పేస్, ఆటోమొబైల్, డ్రోన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు తీసుకువస్తాం. రామాయపట్నంలో బీపీసీఎల్ ఫైనరీ వస్తుంది. తిరుపతిని అతిపెద్ద ఆధ్యాత్మిక కేంద్రంగా విస్తరిస్తాం. కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మిస్తాం. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్‌లకు ఇప్పటికే కేంద్రం నిధులు కేటాయించింది. రాష్ట్ర ప్రజల కోసం ప్రణాళికతో పనిచేస్తున్నాం. మీ సహకారం, సాయంతో స్వర్ణాంధ్ర సాధిస్తాం. విశాఖలో ఎన్టీపీసీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. నేడు అమరావతి పనులను ప్రారంభించారు. రేపు రాయలసీమలో వచ్చే ప్రాజెక్టులను కూడా మీ చేతుల మీదుగా మొదలుపెట్టాలని మేం కోరుతున్నాం. రాష్ట్రంపట్ల మీరు చూపే ఆదరణకు మరో మారు ధన్యవాదాలు తెలుపుతున్నాను' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.















# రాజధానిలో క్వాంటమ్ వ్యాలీ

- వచ్చే ఏడాది జనవరి 1న అమరావతిలో ప్రారంభం
- ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ
- 'క్యూబిట్ హెరాన్ ప్రాసెసర్' కలిగిన 'క్వాంటం సిస్టం-2' ఏర్పాటు
- ఇది భారత్‌లోనే అత్యంత శక్తివంతమైన క్వాంటమ్ కంప్యూటర్
- క్వాంటమ్ విప్లవానికి నాయకత్వం వహిస్తాం: సీఎం చంద్రబాబు













అమరావతి (చైతన్య రథం): క్వాంటం కంప్యూటింగ్‌లో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ముందువరుసలో నిలపాలని పట్టుదలగా ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు... 2026 జనవరి 1న అమరావతి కేంద్రంగా క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించారు. శుక్రవారం ఉండవల్లి నివాసంలో ఈమేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐబీఎం, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, లార్సన్ అండ్ టూబ్రో సంస్థలతో ఎంవోయూ కుదుర్చుకుంది. దీంతో అమరావతిలో భారతదేశపు మొట్టమొదటి, అత్యాధునిక క్వాంటమ్ వ్యాలీ టెక్‌పార్క్ నిర్మాణం కానుంది. దేశంలోనే తొలిసారి ఐబీఎం అతిపెద్ద క్వాంటమ్ కంప్యూటర్ 156 క్యూబిట్ హెరాన్ ప్రాసెసర్ కలిగిన 'క్వాంటం సిస్టం 2'ని అమరావతిలో నెలకొల్పనుంది.

## ఆంధ్రప్రదేశ్‌కు చారిత్రాత్మక రోజు

ఎంవోయూ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. 1990లలో దేశంలో ఐటీ విప్లవానికి ఆంధ్రప్రదేశ్ కీలకంగా నిలిచిందని, ఇప్పుడు దేశంలో క్వాంటమ్ విప్లవానికి కూడా నాయకత్వం వహిస్తుందని అన్నారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీతో జరిగిన ఒప్పందం 'ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌కే కాదు, భారతదేశానికి కూడా చారిత్రాత్మకం' అని ముఖ్యమంత్రి అన్నారు. 'క్వాంటమ్ కంప్యూటింగ్' భవిష్యత్ పాలనకు, ఆవిష్కరణలకు పునాది అవుతుందని చెప్పారు. సాంకేతికరంగంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి కొత్త అవకాశాలు వస్తున్నాయని, అయితే వాటిని అందిపుచ్చుకోవడం ముఖ్యమని సీఎం చంద్రబాబు అన్నారు. భవిష్యత్ అవసరాలన్నీ క్వాంటం కంప్యూటింగ్‌పైనే ఆధారపడి ఉంటాయని అందుకే అమరావతిని క్వాంటం వ్యాలీ చేయాలనుకున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. సిలికాన్ వ్యాలీ తరహాలో క్వాంటం వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దాలని ఐబీఎం, టీసీఎస్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి సూచించారు. హైటెక్ సిటీని 15 నెలల్లో నిర్మించిన అనుభవాన్ని గుర్తుచేస్తూ, క్వాంటమ్ వ్యాలీ తక్కువ సమయంలోనే నిర్మించవచ్చన్నారు. ఇప్పటికే ఎల్ అండ్ టీకి స్థలాన్ని కేటాయించామని, మౌలిక వసతులను అత్యంత వేగంగా అభివృద్ధి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందుకోసం రెండు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఒక కమిటీ నిర్మాణ పురోగతిని పరిశీలిస్తే, మరొక కమిటీ వ్యవస్థ అభివృద్ధిపై దృష్టి సారిస్తాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి త్వరలోనే ఈ ప్రాజెక్టును సవివరంగా తెలియజేస్తామన్నారు.

## క్వాంటం ప్రయాణానికి కీలక మలుపు

భారతదేశంలో ఐబీఎం క్వాంటం సిస్టం-2 స్థాపన, దేశ క్వాంటం ప్రయాణానికి కీలక మలుపు కానుందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం -టీసీఎస్‌తో కలిసి పనిచేయడం వల్ల క్వాంటం అల్గోరిథం అభివృద్ధి వేగవంతం అవుతుందని ఐబీఎం క్వాంటం వైస్ ప్రెసిడెంట్ జే గాంబెట్టా అన్నారు. క్వాంటం, క్లాసికల్ సిస్టమ్‌లను కలిపిన హైబ్రిడ్ కంప్యూటింగ్ ద్వారా జీవశాస్త్రం, మెటీరియల్స్, క్రిప్టోగ్రఫీవంటి రంగాల్లో విప్లవాత్మక ఫలితాలు సాధించవచ్చని, ఇది ఒక కీలక ఘట్టమని టీసీఎస్ సీటీవో డాక్టర్ హారిక్ విన్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో టీసీఎస్ తొలిసారి రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్‌కు బీజం వేసిందని టీసీఎస్ ప్రతినిధులు వి రాజన్న, సివి శ్రీధర్ గుర్తు చేశారు. క్వాంటం వ్యాలీ ద్వారా పరిశోధన, అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని చెప్పారు. 'కాయిన్' నెట్‌వర్క్ ద్వారా 17 రాష్ట్రాల్లో 43 కేంద్రాలకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరుతుందని వివరించారు. క్వాంటం కంప్యూటింగ్ అనేది రెండో క్వాంటం విప్లవమని, ఈవీ బ్యాటరీల నుంచి ఆర్థిక వ్యవస్థ వరకు దీని ఉపయోగాలు విస్తృతంగా ఉంటాయని ఐబీఎం వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రౌడర్ అన్నారు. తాజా ఒప్పందంతో అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు తొలి అడుగు పడినట్టయ్యింది. క్వాంటం కంప్యూటింగ్ పరిశోధనలకు ఆంధ్రప్రదేశ్‌ను జాతీయ కేంద్రంగా మార్చడం ద్వారా పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించాలనేది రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నం.







# హమ్ ఆప్ కే సాత్ హై!






- ఉగ్రవాదంపై పోరులో వెంటుంటామన్న చంద్రబాబు
- కులగణనపై మీ నిర్ణయం గొప్పదంటూ ప్రశంస
- భారత్ మాతాకీ జై అంటూ చంద్రబాబు నినాదం
- ముఖ్యమంత్రి నినాదంతో శృతి కలిపిన ప్రధాని మోదీ

అమరావతి (చైతన్య రథం): అమరావతి పునఃప్రారంభోత్సవ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఉగ్రవాదంపై పోరులో 'హమ్ ఆప్ కే సాత్ హై మోదీజీ' అని సీఎం చంద్రబాబు ప్రకటించారు. 'ఇవాళ.. ఏపీ చరిత్రలో శాశ్వతంగా లిఖించదగిన రోజు. గతంలో మోదీయే అమరావతి పనులకు శంకుస్థాపన చేశారు. గత ఐదేళ్లు రాజధాని నిర్మాణ పనులు ఆగిపోయాయి. మళ్లీ మోదీ చేతుల మీదుగానే పునఃప్రారంభమవుతున్నాయి. గతంలో మోదీని ఎప్పుడు కలిసినా చాలా ఆహ్లాదకరంగా ఉండేవారు. ఇటీవల కలిసినప్పుడు గంభీరంగా ఉన్నారు. పహల్గాంలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్న బాధలో ఆయన ఉన్నారు. ఉగ్రవాదంపై పోరులో కేంద్రం తీసుకునే ప్రతి చర్యకూ అండగా ఉంటాం. మోదీకి అండగా ఉంటామని ప్రతిజ్ఞ చేస్తున్నాం. మోదీజీ.. మేమంతా మీకు అండగా ఉన్నాం. వందేమాతరం.. భారత్ మాతాకీ జై అంటూ చంద్రబాబు నినాదాలు చేశారు. ప్రజలతోనూ సీఎం నినాదాలు చేయించారు. ఆ నినాదాలతో ప్రధాని మోదీ సైతం శృతికలిపారు.




### కులగణనపై మోదీ నిర్ణయం గొప్పది

"సరైన సమయంలో.. సరైన నేత దేశాన్ని పాలిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా మోదీ నాయకత్వాన్ని ఆమోదిస్తున్నారు. మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ పదో స్థానంలో ఉండేది. మోదీజీ తన పదకొండేళ్ల పాలనతో దేశాన్ని ఐదో స్థానానికి తీసుకొచ్చారు. ఐఎంఎఫ్ నివేదిక ప్రకారం, మన దేశం జపాన్‌ను కూడా అధిగమించి ఈ ఏడాది 4వ స్థానానికి చేరుకుంటుందని భావిస్తున్నారు. ఇది జర్మనీని కూడా అధిగమించి 2027నాటికి 3వ స్థానానికి చేరుకుంటుంది. 2047 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుంది. ఒకవైపు అభివృద్ధి మరోవైపు పేదరిక నిర్మూలనకు మోదీ కృషి చేస్తున్నారు. ఈ పదేళ్లలో ప్రజలకు సాధికారత లభించింది. 15 కోట్ల మందిని పేదరికంనుండి బయటకు తీసుకువచ్చారు. మోదీ ఏ నిర్ణయం తీసుకున్నా... దానికి దేశంముందు అనే ఆలోచన ఉంటుంది. కులగణన చేయాలని ఇటీవల మోదీ నిర్ణయం తీసుకున్నారు. ఇదో గొప్ప నిర్ణయం. జనాభా గణనలో కుల మరియు సామాజిక –ఆర్థిక డేటాను సేకరించాలనే మీ నిర్ణయం అన్ని అంశాలలో సమగ్ర సాధికారతకు సహాయపడుతుంది. ఇది భారతదేశ భవిష్యత్తుకు గేమ్ ఛేంజర్ అవుతుంది అని చంద్రబాబు ప్రశంసించారు.





## కేంద్రం సాయం మరువలేం

**భారత ప్రధానికి సాదర స్వాగతమంటూ సీఎం ట్వీట్**

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్రమోదీకి మన:పూర్వకంగా స్వాగతం పలుకుతున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. రాష్ట్ర ప్రజల కలల రాజధాని నిర్మాణాన్ని సాకారం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. రాష్ట్రంలో ప్రతి పౌరునికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించే ప్రజా రాజధానిగా అమరావతి ఆవిష్కృతం అవుతుందన్నారు. సంపద సృష్టితో రాష్ట్రానికి ఒక చోదకశక్తిగా నిలబడుతుంది. ఇందుకు సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి రాష్ట్ర ప్రజల తరపున మరొక్కమారు కృతజ్ఞతాపూర్వక స్వాగతం పలుకుతున్నాను' అని పేర్కొన్నారు.

## ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడు కోడెల

**- మంత్రి లోకేష్ నివాళి**

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నవ్యాంధ్ర తొలి శాసనసభ స్పీకర్, మాజీ మంత్రి, స్వర్గీయ డా.కోడెల శివప్రసాదరావు జయంతి సందర్భంగా ఆయన స్మృతికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఘనంగా నివాళులు అర్పించారు. వైద్యునిగా, తిరుగులేని నాయకుడిగా ప్రజలకు కోడెల విశేష సేవలందించారని కొనియాడారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచి పల్నాటి పులిగా పేరు గడించారన్నారు. తెలుగుదేశం పార్టీకి కోడెల శివప్రసాదరావు చేసిన సేవలు మరువలేనివన్నారు. కోడెల నేడు మన మధ్య లేనప్పటికీ ఆయన చేసిన మంచి పనులతో ప్రజల హృదయాల్లో నిలిచే ఉన్నారన్నారు. ఆ ప్రజానేత జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుందామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

చైతన్యరథం

# అమరావతి ఇక అన్‌స్టాపబుల్

- చంద్రబాబుపై కక్షతో రాజధానిని చంపాలని చూశారు
- ఆపడానికి, పీకడానికి అమరావతి ఎవరి ఇంట్లో పెరటి మొక్కకాదు
- ఇక మనకు తిరుగులేదు... అభివృద్ధి పరుగులే
- రాష్ట్ర ప్రజల కోరికలన్నీ ప్రధాని మోదీ తీరుస్తున్నారు
- కులగణనతో వెనుకబడిన వర్గాల దశాబ్దాల కల సాకారం
- మోదీ దెబ్బకు పాకిస్థాన్ దిమ్మతిరగడం ఖాయం
- అమరావతి రీస్టార్ట్ సభలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్



అమరావతి (చైతన్యరథం): అమరావతి ఇక అన్‌స్టాపబుల్ అని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. రాష్ట్రంలో 2019-24 నడుమ విధ్వంస పాలన నడిచింది.. చంద్రబాబుపై వ్యక్తిగత కక్షతో అమరావతిని చంపాలని చూశారు.. ఒక్క ఇటుక పెట్టకుండా మూడు రాజధానులు అంటూ ఐదేళ్లు కాలం గడిపేసారని మంత్రి లోకేష్ ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా అమరావతి పనుల పునః ప్రారంభం సందర్భంగా శుక్రవారం జరిగిన సభలో లోకేష్ మాట్లాడుతూ... 8 ఏళ్ల పిల్లాడి దగ్గర నుండి 80 ఏళ్ళ వృద్ధుల వరకూ జై అమరావతి అంటూ జెండా పట్టారన్నారు. జై అమరావతి అన్నందుకు అనాడు రైతులకు సంకెళ్లు వేసారు, అమరావతి ఉద్యమంలో పాల్గొన్నందుకు మహిళా రైతుల్ని పోలీసులతో బూటు కాలితో తన్నించారు. 1631 రోజుల పాటు అమరావతి ఉద్యమం కొనసాగింది. 270 మంది రైతులు చనిపోయారు. 3 వేల మంది పై అక్రమ కేసులు పెట్టారు. ఎన్ని కుట్రలు చేసినా జై అమరావతి నినాదాన్ని మాత్రం ఆపలేకపోయారు. ఆపడానికి, పీకడానికి అమరావతి ఎవరి ఇంట్లో పెంచుకున్న పెరటి మొక్క కాదు... జనం గుండెల్లో దాచుకున్న ప్రజా రాజధాని. అమరావతికి శంకుస్థాపన చేసింది మన ప్రధాని నరేంద్ర మోదీ. ఆయన శంకుస్థాపన చేసిన దానిని ఆపే దమ్ము ఎవరికీ లేదు. 1631 రోజులు పోరాడి అమరావతిని సాధించుకున్న రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు.

### వరల్డ్ మ్యాప్ లో పాకిస్థాన్ మిస్సింగ్ ఖాయం!

పాకిస్థాన్ గీత దాటింది. అమాయకుల్ని చంపి చాలా పెద్ద తప్పు చేసింది. ఒక్క పాకిస్థాన్ కాదు, వంద పాకిస్థాన్లు వచ్చినా భారతదేశం నేల పై మొలిచిన గడ్డి కూడా పీకలేరు. వంద పాకిస్థాన్లకు సమాధానం చెప్పే ఒక మిసైల్ మన దగ్గర ఉంది. ఆ మిసైల్ పేరు నరేంద్ర మోదీ. సింహం ముందు ఆటలు ఆడకూడదు. మన సింహం నరేంద్ర మోదీ కొట్టే దెబ్బకు వరల్డ్ మ్యాప్‌లో పాకిస్థాన్ మిస్సింగ్ అని రావడం ఖాయం. పాకిస్థాన్ ఆర్మీలో పనిచేసే వారు సెలవు పెట్టి పారిపోతున్నారు, కొంత మంది రాజీనామా చేస్తున్నారు...దటీజ్ నరేంద్ర మోదీ. ఆయన కొట్టే దెబ్బకి పాకిస్థాన్ దిమ్మతిరగడం ఖాయం. పాకిస్థాన్‌కు దీటుగా సమాధానం ఇవ్వడానికి దేశం మొత్తం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అండగా నిలుస్తుంది. పహల్గామ్ ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి నివాళులు అర్పిస్తున్నాను. ఉగ్రదాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు దేశం అండగా ఉంటుందని మంత్రి లోకేష్ ఉద్ఘాటించారు.

### కులగణన సంచలనాత్మక నిర్ణయం

కుల గణన చేయాలని కేంద్రం తీసుకున్న నిర్ణయం ఒక సంచలనం. ఇతరులు దశాబ్దాలుగా సంకోచించిన ఒక కీలక అంశంపై ప్రధాని మోదీ ధైర్యంగా నిర్ణయం తీసుకుని చరిత్రను తిరిగి రాశారు. అణగారిన వర్గాలకు సాధికారత కల్పించాలనే నిబద్ధతకు లోబడి ప్రధాని మోదీ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. వెనుకబడిన వర్గాల సామాజిక న్యాయం కోసం దశాబ్ధాలుగా చేస్తున్న పోరాటాలకు ఈ నిర్ణయం పరిష్కారం చూపుతుందని మంత్రి లోకేష్ అన్నారు.

### జెట్ స్పీడ్ తో అభివృద్ధి వికేంద్రీకరణ

ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా అమరావతి పనులు తిరిగి ప్రారంభం అవుతున్నాయి. ఇక మనకు తిరుగులేదు, అమరావతి అన్‌స్టాపబుల్. అభివృద్ధి వికేంద్రీకరణ జెట్ స్పీడ్‌తో జరగబోతుంది. అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్, భోగాపురం ఎయిర్పోర్ట్, ప్రకాశం జిల్లాలో సిబిజి ప్లాంట్స్... ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అన్ని రకాలుగా ప్రధాని నరేంద్ర మోదీ సహకారం అందిస్తున్నారు. మనం గతాన్ని ఒకసారి గుర్తుచేసుకోవాలి. 2014లో కట్టుబట్టలతో మనల్ని బయటకు గెంటేసారు. ఎక్కడి నుండి పరిపాలన ప్రారంభించాలో తెలియని పరిస్థితి. చంద్రబాబుకి సంక్షోభాలు కొత్త కాదు. ఒక పక్క సంక్షేమం – మరో పక్క అభివృద్ధి చేసి చూపించారు. అందరూ ఆమోదం తెలిపిన తరువాతే అమరావతిని రాజధానిగా ప్రకటించారు. రైతుల త్యాగంతో అమరావతి ఏర్పడింది. ఒకే రాజధాని – అభివృద్ధి వికేంద్రీకరణ ఎజెండాతో పనిచేసాం. రాయలసీమను ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ హబ్‌గా రూపొందించాం. గోదావరి జిల్లాల్లో ఆక్వాను ప్రోత్సహించాం, ఉత్తరాంధ్రలో ఫార్మా, ఐటీ కంపెనీలను తీసుకొచ్చామని మంత్రి లోకేష్ వివరించారు.

### ఇప్పుడు ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఆంధ్రప్రదేశ్ అన్నా, అమరావతి అన్నా ఎంతో ప్రేమ. ఇప్పుడు ఆయన ఢిల్లీ లో ఎంత బిజీగా ఉన్నారో మన అందరికీ తెలుసు. అయినా ఈ కార్యక్రమానికి వచ్చారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఎన్డీయేకి 94 శాతం సీట్లు ఇచ్చారు . మన ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ కోరిన ప్రతి కోరికను తీరుస్తున్నారు. గతంలో విశాఖపట్నం వచ్చి రైల్వే జోన్, ఎన్టీపీసీ గ్రీన్, నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్‌కు శంకుస్థాపన చేసారు. విశాఖ ఉక్కును కాపాడారు. ఇప్పుడు అమరావతి అభివృద్ధికి నిధులు కేటాయించడమే కాకుండా పనులు తిరిగి ప్రారంభిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంది. రెండూ పవర్ ఫుల్ ఇంజిన్లు. ఒక పక్క పవర్ ఫుల్ ఇంజిన్ నరేంద్ర మోదీ, మరో పక్క మన చంద్రబాబు. అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండిలా సాగుతోంది. మన చంద్రబాబు, పవనన్న.. ఎన్ని ఇబ్బందులు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు. ఇక మనకు తిరుగు లేదని మంత్రి లోకేష్ అన్నారు.

### 20లక్షల ఉద్యోగాల కల్పనదిశగా అడుగులు

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లోనే రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు.. వాటి ద్వారా 5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఒప్పందాలు కుదుర్చుకున్నాం. 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. రూ.1,85,000 కోట్లు పెట్టుబడి, 57 వేల మందికి ఉద్యోగాలు కల్పించే ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్ విశాఖపట్నానికి రాబోతుంది. రూ.1,36,000 కోట్లు పెట్టుబడి, 55 వేల మందికి ఉద్యోగాలు కల్పించే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ అనకాపల్లికి రాబోతుంది. రూ.97,000 కోట్లు పెట్టుబడి, 3 వేల మందికి ఉద్యోగాలు కల్పించే బీపీసీఎల్ రామాయపట్నంకి రాబోతుంది. తిరుపతి జిల్లాకు ఎల్జీ ఎలక్ట్రానిక్స్, కర్నూలు, కడప, అనంతపురానికి రెన్యూవబుల్ ఎనర్జీ, ప్రకాశంకు రిలయన్స్ సీబీజీ, ఉత్తరాంధ్రకు ఫార్మా, ఐటీ.. ఇలా అన్ని జిల్లాలను అభివృద్ధి చేయబోతున్నాం. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.

---

## అమరావతి రీ స్టార్ట్ చారిత్రక ఘట్టం

**- మంత్రి నారా లోకేష్**

అమరావతి (చైతన్యరథం): అమరావతి పునర్నిర్మాణ వేడుక రాష్ట్ర అభివృద్ధిలో చారిత్రాత్మక ఘట్టం అని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి హృదయపూర్వకంగా స్వాగతం పలుకుతున్నామన్నారు. ప్రధాని రాకతో ప్రపంచస్థాయి ప్రజా రాజధాని నిర్మాణ కల మళ్లీ పట్టాలెక్కిందన్నారు. ఇది రాజధాని పనుల పునఃప్రారంభమే కాదు.. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు పునరుజ్జీవనం అని మంత్రి లోకేష్ అభివర్ణించారు.



## పరీక్షల్లో ఉత్తమంగా రాణించండి

**- గ్రూప్-1 మెయిన్స్ అభ్యర్థులకు మంత్రి లోకేష్ శుభాకాంక్షలు**

అమరావతి (చైతన్యరథం): గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు విజయం సాధించాలని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం నుండి గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో అభ్యర్థులకు బెస్ట్ విషెస్ చెబుతూ మంత్రి లోకేష్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అభ్యర్థులందరూ దాదాపు విజయానికి చేరువగా వచ్చారన్నారు. కీలకమైన అంశాలను పునశ్చరణ చేసుకోండి. ప్రశాంతంగా, ఏకాగ్రతతో పరీక్షలకు హాజరుకండి. ప్రశ్నలను జాగ్రత్తగా చదవండి. మీ సమాధానాలను స్పష్టంగా రాయండి. మీ సన్నద్ధత మీద నమ్మకం ఉంచండి. అన్ని ప్రశ్నలకు సమాధానం రాసేందుకు సహేతుకమైన సమయాన్ని కేటాయించండి. ఒక



విషయం మనసులో పెట్టుకోండి. పట్టుదల ఉంటేనే విజయం వరిస్తుంది. పరీక్షల్లో మీ ఉత్తమ ప్రదర్శన ఇవ్వండి. రాష్ట్రానికి మీ ప్రతిభ అవసరం అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**- బైర్లూటి ఆటో ప్రమాదంపై మంత్రి లోకేష్ దిగ్భ్రాంతి**

అమరావతి (చైతన్యరథం): నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం బైర్లూటి సమీపంలో ఆటో బోల్తాపడి ఆదోనికి చెందిన నలుగురు వ్యక్తులు దుర్మరణం పాలవడం పట్ల విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శ్రీశైలంలో స్వామివారి దర్శనానికి వెళ్లి తిరిగొస్తుండగా ప్రమాదం చోటుచేసుకోవడం బాధాకరమన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ప్రధానికి సాదర స్వాగతం

## గన్నవరంలో నరేంద్ర మోదీకి హార్టీ వెల్‌కమ్ - పెద్దఎత్తున హాజరైన ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు





గన్నవరం (చైతన్య రథం): అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభం సందర్భంగా గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న భారత ప్రధాని నరేంద్ర మోడీకి ప్రజా ప్రతినిధులు, ఇతర రాజకీయ ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం మధ్యాహ్నం 02:50 గంటలకు ప్రత్యేక విమానంలో ప్రధాని మోదీ గన్నవరం చేరుకున్నారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, హోంమంత్రి వంగలపూడి అనిత, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, బీమా వైద్యసేవలు శాఖ, కృష్ణా జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీలు సీఎం రమేష్, వల్లభనేని బాలశౌరి, కేసినేని శివనాథ్ (చిన్ని), కృష్ణప్రసాద్ తెన్నేటి, రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, ఎమ్మెల్సీ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, కొణిదల నాగబాబు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే యలమంచిలి సుజనా చౌదరి, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు, ఉత్తర విశాఖపట్నం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, జమ్మలమడుగు ఎమ్మెల్యే సిహెచ్ ఆదినారాయణ రెడ్డి, మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి అనంత రాము, పోలీసు జైల్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డిజి అంజనీ కుమార్, ఇంటెలిజెన్స్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ అభిషేక్, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ప్రధానమంత్రికి స్వాగతం పలికినవారిలో ఉన్నారు.











# ధన్యవాదాలు మోదీజీ

- మీ రాక మాకు కొత్త ఉషోదయం
- సీఎం చంద్రబాబు ఎమోషనల్ ట్వీట్



అమరావతి (చైతన్య రథం): 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆశ –చీకట్లను జయించింది. ప్రధాని నరేంద్ర మోదీజీ రాకతో ఆంధ్ర రాష్ట్రంలో కొత్త ఉషోదయం సాక్షాత్కరించింది. ఏళ్ల తరబడి రాష్ట్ర ప్రజలు రాజధాని అనే దార్శనికతను ఆశించారు. పోరాడారు. సాధించుకున్నారు. మా ప్రజా రాజధాని కోసం కీలకమైన అభివృద్ధి ప్రాజెక్టులకు పునాది రాయి వేసి మీ ఉనికిని మాకు అందించినందుకు భారత ప్రధాని నరేంద్రమోదీజీకి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు చెబుతున్నాను. రాష్ట్ర పురోగతికి మరింత కష్టపడి పనిచేయాలనే మా నిబద్ధతను మోదీజీ స్ఫూర్తిదాయకమైన ప్రసంగం పునరుద్ధరించింది. ఆయన నిరంతర మద్దతు ప్రజా రాజధానిని నిర్మించాలనే నా విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసింది. అమరావతి కాంక్రీటు, ఉక్కుకంటే ఎక్కువ. ఇది నా రాష్ట్ర ప్రజల కలల హృదయ స్పందన. ఆ ఆకాంక్షలను సమైక్యంగా వాస్తవంలోకి తెచ్చే వేడుకను ఆస్వాదించాం. ధన్యవాదాలు మోదీజీ!' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా భావోద్వేగ హృదయ స్పందనతో ట్వీట్ చేశారు.

# పిలిచినా రావా!

## యువనేత లోకేశ్‌ను ప్రేమగా నిలదీసిన ప్రధాని



అమరావతి (చైతన్య రథం): నవ్యాంధ్ర రాజధాని నగరం అమరావతి పునఃప్రారంభోత్సవ వేడుకల్లో సభా వేదికపై ప్రధాని నరేంద్ర మోదీ మంత్రి నారా లోకేశ్‌తో సరదావ్యాఖ్యలు చేశారు. 'నీకెన్నిసార్లు చెప్పాలి.. నన్ను కలవడానికి రావా? అని లోకేశ్‌ని ప్రేమగా నిలదీశారు. గత పర్యటనలోనూ ఇదే అంశాన్ని ప్రధాని ప్రస్తావించారు. అయితే, ఇందుకు బదులిచ్చిన మంత్రి నారా లోకేశ్.. త్వరలోనే కుటుంబ సమేతంగా ఢిల్లీకి వస్తానని మోదీతో చెప్పారు. అమరావతి పునఃప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ రూ.58వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సభావేదికపై మరో ఆసక్తికర ఘటన జరిగింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సభలో ప్రసంగించిన సమయంలో దగ్గు రాగా.. ఆ తర్వాత ప్రధాని ఆయనను పిలిచి చాక్లెట్ అందజేశారు. దీంతో ప్రధానికి పవన్ కృతజ్ఞతలు తెలుపుతున్న వీడియో వైరల్‌గా మారింది.

# ధర్మయుద్ధంలో రైతులదే గెలుపు

- పోరాటయోధులకు శిరస్సువొంచి నమస్కరిస్తున్నా
- మీరిచ్చింది భూములు కాదు, రాష్ట్ర భవిష్యత్‌ని
- గత ప్రభుత్వ విధ్వంసాన్ని ఎప్పటికీ మరువలేం
- బాబు పాలనాదక్షతతో అద్భుత రాజధాని ఖాయం
- అమరావతి దేశానికే తలమానికం అవుతుంది..
- ప్రధాని మోదీ సహకారానికి ధన్యవాదాలు
- 'అమరావతి' సభలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్






అమరావతి (చైతన్య రథం): అమరావతి, మే 2: అమరావతి రైతులు గత ఐదేళ్లుగా సాగించిన ధర్మ పోరాటంలో విజయం సాధించారని, అలుపెరుగని రైతు పోరాటానికి శిరస్సువంచి నమస్కరిస్తున్నానని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె పవన్ కల్యాణ్ అన్నారు. రాజధాని రైతులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. శుక్రవారం రాజధాని అమరావతిలో నిర్వహించిన అభివృద్ధి పనుల పునఃప్రారంభ సభలో పవన్ మాట్లాడుతూ అమరావతి అభివృద్ధి పనుల పునఃప్రారంభానికి విచ్చేసిన ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి రైతులు గత ఐదేళ్లుగా నలిగిపోయి.. లాఠీ దెబ్బలు తిన్నారని, గతంలో రైతులను కలిసినప్పుడు 'మా కన్నీళ్లు తుడిచేదెవరు' అని అడిగినట్టు గుర్తు చేసుకున్నారు. అమరావతి ఐదు కోట్లమందికి సంబంధించిన హబ్ అని అభివర్ణించారు. దేశమే తన కుటుంబంగా మోదీ భావిస్తున్నారని కొనియాడారు. దివిసీమ తుపానులా గత ప్రభుత్వం అమరావతిని తుడిచేసింది. అలాంటి అమరావతి మళ్లీ పునరుజ్జీవం పొందడానికి రైతుల ధర్మయుద్ధమే కారణం. మీ త్యాగాలను మరిచిపోలేం. మీకు జవాబుదారీగా ఉంటాం. రాజధాని నిర్మించి అమరావతి రైతుల రుణం తీర్చుకుంటాం. రైతులు భూములు ఇవ్వడం మాత్రమే కాదు.. రాష్ట్రానికి భవిష్యత్‌ని ఇచ్చారు. అమరావతి ప్రపంచస్థాయి సర్వశ్రేష్ఠ రాజధానిగా ఆవిర్భవిస్తుంది. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలు ఉండటం వల్ల శరవేగంగా అభివృద్ధి జరుగుతుంది. భవిష్యత్తులో మన విద్యార్థులు బెంగళూరు, హైదరాబాద్ వలస వెళ్లరు. అందరం కోరుకున్నట్టే చంద్రబాబు సీఎం అయ్యారు. ఆయన పాలనా దక్షతతో అమరావతిని అద్భుత రాజధానిగా తీర్చిదిద్దుతాం. అమరావతి రాష్ట్రానికే కాదు.. దేశానికే తలమానికంగా నిలుస్తుంది. దేశ ప్రజలు అంతా మోదీ కుటుంబీకు లేనని, వారి సంక్షేమానికి, అభ్యున్నతికి దేశ ప్రధాని నరేంద్ర మోదీ అలుపెరుగని కృషి చేస్తున్నారని కొనియాడారు. భవానిమాత మోదీని మరింత శక్తిమంతుణ్ణి చేయాలని ఆకాంక్షించారు. కాశ్మీర్‌లో ఉగ్రదాడిలో 28 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో ఎంతో దు:ఖంలో ఉండి కూడా అమరావతి రైతుల త్యాగాలను ఆయన గుర్తించబట్టే ఇక్కడకు రావడం జరిగిందన్నారు. అమరావతి అభివృద్ధికి దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఎంతగానో సహకరిస్తున్నారంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ధన్యవాదములు తెలిపారు.

**కిక్కిరిసిన సభాస్థలి**

అమరావతి (చైతన్య రథం): రాజధాని అమరావతి ప్రాంతంలో పండుగ శోభ నెలకొంది. రాజధాని పునఃనిర్మాణ వేడుకకు శుక్రవారం ఉదయం నుంచే అమరావతి ప్రాంత రైతులతోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. సభా వేదిక వద్ద గ్యాలరీలన్నీ నిండిపోయాయి. తెదేపా, జనసేన, భాజపా నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున అక్కడికి చేరుకుంటున్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. మరోవైపు సభావేదిక వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## రాష్ట్రాభివృద్ధికి అండగా కేంద్రం

**- కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ**

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర రాజధాని అమరావతితో పాటు రాష్ట్రాభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు, ప్రాజెక్టులను కేటాయిస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోదీకి కేంద్ర భారీ పరిశ్రమలు, స్టీల్ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం రాష్ట్ర రాజధాని అమరావతిలో నిర్వహించిన అభివృద్ధి పనుల పునః ప్రారంభసభలో ఆయన మాట్లాడుతూ అమరావతిలో రూ.58వేల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేందుకు వచ్చిన దేశ ప్రధాని నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలిపారు. రాజధాని నిర్మాణానికి కేంద్రం పెద్ద ఎత్తున నిధులు ఇస్తోందన్నారు. రాష్ట్రంలో రైల్వేలో అభివృద్ధి పనులకు రూ.74 వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. అమరావతిని దేశంలోని ప్రధాన నగరాలకు అనుసంధానం చేసేందుకు దాదాపు రూ.2,245 కోట్లతో నూతన రైల్వే లైను నిర్మాణం, విశాఖ రైల్వేజోన్ కేంద్ర సహకారంతోనే సాధ్యమైందన్నారు. పోలవరంప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు రూ.11,500 కోట్లమేర ఆర్థిక సహాయాన్ని అందించడమే కాకుండా పూడిమడకలో రూ.లక్షా 85వేల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, నక్కపల్లిలో బల్క్‌డ్రగ్ కేంద్రం ఏర్పాటుతో పాటు కృష్ణపట్నాన్ని రూ.4,500కోట్లతో పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దే పనులు కేంద్ర సహకారం వల్లే సాధ్యమవుతున్నాయన్నారు. రూ.2,800కోట్లతో ఓర్వకల్లును, రూ.2,200కోట్లతో కొప్పర్తిని పారిశ్రామిక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు నిధులను మంజూరు చేసిందన్నారు. లక్షలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రకాశం జిల్లా రామాయపట్నంలో రూ.95వేల కోట్లతో బీపీసీఎల్ రీఫైన రీని ఏర్పాటు చేస్తున్నారన్నారు. అదే విధంగా జాతీయ రహదారులకు వేల కోట్ల రూపాయల నిధులు కేంద్రం కేటాయిస్తోందన్నారు. నర్సాపురం నియోజకవర్గంలో గత 20సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న భీమవరం బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ.2,400కోట్లు నిధులను కేంద్రం మంజూరు చేసిందన్నారు. సిఆర్ ఎఫ్ పథకం క్రింద 200కి.మి.రాష్ట్ర రహదారుల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులను కేంద్రం మంజూరు చేసిందన్నారు. ఐఐటీ, ఐఐఎం, ఎన్ఐటీ,ఎయిమ్స్,పెట్రోలియం, సెంట్రల్, ట్రైబల్ వర్శిటీలతో పాటు పలు వైద్యకళాశాలలను రాష్ట్రానికి కేటాయించినందుకు ప్రధాన మంత్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి శ్రీనివాసవర్మ ధన్యవాదాలు తెలిపారు.

# అమరావతి రైతుల త్యాగం వెలకట్టలేనిది

## - మంత్రి పొంగూరు నారాయణ



అమరావతి (చైతన్యరథం): ఎటువంటి స్వార్థం లేకుండా అమరావతి రైతులు చేసిన త్యాగం వెలకట్టలేనిదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖల మంత్రి నారాయణ అన్నారు. అమరావతి కోసం ఎన్నో త్యాగాలు చేసిన రైతులందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. శుక్రవారం రాష్ట్ర రాజధాని అమరావతిలో నిర్వహించిన అభివృద్ది పనుల పున:ప్రారంభ సభలో మంత్రి నారాయణ స్వాగతోపన్యాసం చేస్తూ పదేళ్ల క్రితం రాజధాని అమరావతి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగానే పురుడు పోసుకుందన్నారు. మళ్లీ తిరిగి పదేళ్ల తర్వాత అమరావతి పనుల పునఃప్రారంభం కూడా నరేంద్ర మోదీ చేతుల మీదుగానే జరుగుతుండటం ఎంతో అదృష్టం అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన ఒకే ఒక్క పిలుపుతో అమరావతి రాజధాని ప్రాంతంలోని 29 గ్రామాల్లోని 29,373 మంది రైతులు కేవలం 58 రోజుల్లోనే ఒక్క సమస్య కూడా లేకుండా 34వేల ఎకరాల భూమిని అమరావతి కోసం త్యాగం చేయడం దేశచరిత్రలోనే ప్రథమం అన్నారు. ప్రపంచంలోనే టాప్ 5 రాజధానుల్లో అమరావతిని ఒకటిగా నిర్మించాలనే లక్ష్యంతో 2014-19 లోనే రూ.41 వేల కోట్ల విలువైన పనులు ప్రారంభించి, దాదాపు 9 వేల కోట్ల విలువైన పనులు పూర్తి చేశామన్నారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో గడిచిన ఐదేళ్లలో రాజధాని నిర్మాణ పనులు పూర్తిగా నిలిచిపోయాయన్నారు. అధికారంలోకి వస్తే అమరావతిని పూర్తిచేస్తామని కూటమి పార్టీల తరపున ఎన్నికలకు ముందు చెప్పామని, ప్రధాన మంత్రి ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో మూడేళ్లలో అమరావతి నిర్మాణ పనులు పూర్తి చేసేలా పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామని, తరతరాలు గర్వపడేలా ప్రజా రాజధానిని నిర్మిస్తామన్నారు.

ప్రజా రాజధాని అమరావతి పునఃప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, వేదికపై ఉన్న అతిరథ మహారథులకు, ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాజధాని రైతులకు, రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలందరికీ మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలిపారు.

# శిథిలాల నుంచి శిఖరాలకు అమరావతి

## - మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



అమరావతి (చైతన్యరథం): నవ్యాంధ్రప్రదేశ్‌లో నవ శకానికి నాంది పలుకుతూ, అమరావతి మరోసారి వెలుగులోకి వస్తోందని రాష్ట్ర దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రుల ఆత్మాభిమానానికి ప్రతీకగా, అభివృద్ధి కాంక్షలకు మార్గదర్శకంగా కూటమి పాలనలో రాజధాని అమరావతి మళ్లీ శక్తిని సంతరించుకుంటున్నది. ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక నాయకత్వంలో, అమరావతి గ్లోబల్ సిటీగా అవతరించి, దేశానికే తలమానికంగా తళుక్కుమంటూ ముందుకు సాగుతోంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వారసత్వాన్ని నిలుపుకుంటూ, అభివృద్ధి శంఖానాదానికి అందరం తోడుగా నిలుస్తాం. ఇది కేవలం రాజధాని పునర్నిర్మాణం మాత్రమే కాదు. ఆంధ్రుల కలల పునరావిష్కరణ. వైసీపీ విధ్వంస పాలనలో శిథిలమైన ఆంధ్రుల కలల రాజధాని అమరావతి నేడు కూటమి పాలనలో శిఖరాల వైపు అడుగులు వేస్తోంది. ఐదు కోట్ల ఆంధ్రుల కలలను సాకారం చేయడానికి నేడు అమరావతి పనుల పునః ప్రారంభానికి విచ్చేసిన ప్రధాని నరేంద్ర మోదీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

### అభివృద్ధిలో దూసుకెళుతున్న రాష్ట్రం

#### - మంత్రి టీజీ భరత్



అమరావతి(చైతన్యరథం): రాజధాని అమరావతితోపాటు అన్ని జిల్లాలనూ అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ఉద్ఘాటించారు. అమరావతి పున:నిర్మాణంతో పాటు పలు ప్రాజెక్టులకు శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి భరత్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. అమరావతి నిర్మాణంతోపాటు పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు.

### ఐదేళ్ల చీకట్లు చీల్చుకుంటూ..

# అమరావతిలో కొత్త వెలుగులు

## - ప్రజా రాజధాని పునర్నిర్మాణ పనుల ప్రారంభంపై మంత్రి అచ్చెన్నాయుడు హర్షం



అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతి పనుల పున:ప్రారంభం రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ చారిత్రక అధ్యాయమని రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభివర్ణించారు. ప్రపంచ శ్రేణి నగరాలను తలదన్నేలా రాజధాని అమరావతిని నిర్మించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ప్రణాళిక రూపొందించారన్నారు. చంద్రబాబు కృషిని మెచ్చుకుని ఈ క్రతువులో ప్రధాని మోదీ సైతం భాగం పంచుకున్నారన్నారు. అలానే కేంద్రం తరపున నిధుల సాయం అందించి పెద్ద మనసు చాటుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలోనే రైతులను ఒప్పించి రూపాయి కూడా ఖర్చు లేకుండా 33 వేల ఎకరాలకు పైగా భూ సమీకరణ చేసి రాజధాని నిర్మాణంలో రైతులను భాగం చేసి, అభివృద్ధిలో వారికి వాటా దక్కే విధంగా ఒప్పించి నిర్మాణ పనులు చేపట్టారన్నారు. కానీ దీనిని ఓర్వలేని గత వైసీపీ ప్రభుత్వం రాజధాని పనులను నిలిపి వేయించిందన్నారు. చీకటి రోజులను తలపించే విధంగా పాలన సాగించి గొప్ప సంకల్పానికి తూట్లు పొడిచింది. దీంతో పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఇప్పుడు కూటమి సర్కారు నేతృత్వాన రాజధాని పనులు పునః ప్రారంభం కావడం ఓ శుభ పరిణామం. రాష్ట్ర రాజధాని పునః ప్రారంభ పనులకు ప్రధాని మోదీ రావడం మరింత హర్షణీయం. రాజధాని నిర్మాణానికి ఎటువంటి ఆటంకాలూ ఎదురు కాకుండా ఉండేందుకు సంబంధిత పనులకు సంబంధించి ఇప్పటికే టెండర్లు సైతం ఖరారు చేయడం సంతోషంగా ఉంది. ప్రవాసాంధ్రులు సైతం ఈ నిర్మాణంలో భాగం కానుండడం మరో విశేషం. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి ఎంతగానో ఉపకరిస్తోంది. ఈ శుభ సందర్భాన రాష్ట్ర ప్రజల తరపున ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతున్నాం. అమరావతి పునర్నిర్మాణ పనుల వేళ ఎంతో సాయం అందిస్తూ పెద్దన్న మాదిరి కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తున్న సందర్భంగా ప్రధాని మోదీకి మంత్రి అచ్చెన్నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

# అమరావతికి ప్రధాని మోదీ ఆలంబన


## - రాజధానిలో సభ దిగ్విజయంపై మంత్రి సత్యకుమార్ హర్షం



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాలు, స్వప్నాల నేపథ్యంలో శుక్రవారం జరిగిన ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి రీ స్టార్ట్ సభ దిగ్విజయంగా జరిగిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజల కలల్లో అంతర్భాగమైన భవ్య అమరావతి నిర్మాణానికి ప్రధాని మోదీ సంపూర్ణ మద్దతును ప్రకటించారన్నారు. ఇది చారిత్రాత్మకం. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించినట్లు మూడేళ్లలో అమరావతి అభివృద్ధి ప్రణాళికలను అమలు చేయడంలోరాష్ట్ర ప్రభుత్వం, ప్రజలతో 'భుజం' కలిపి కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం, అండగా ఉంటుందని ప్రధాని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇది రాష్ట్ర ప్రజల సుస్పష్ట విజయం. స్వర్ణాంధ్రప్రదేశ్, వికసిత్ భారత్‌ల నిర్మాణంలో అమరావతి అభివృద్ధి కీలకమైన అంతర్భాగమని, దేశ విశాల ప్రయోజనాల దృష్ట్యా ఈ విషయంలో తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రధాని మోదీ రాష్ట్ర ప్రజలకు భరోసా ఇచ్చారు. అమరావతి కేవలం ఒక నగరం కాదని, రాష్ట్ర, దేశ ప్రగతికి దోహదపడే ఒక 'శక్తి' అని వివరించడం సంతోషదాయకం. నూతన అమరావతి నిర్మాణంలో భాగంగా చేపడుతున్న వివిధ ప్రాజెక్టుల విస్తృత ప్రయోజనాలు అన్ని వర్గాల ప్రజలకు ఏ విధంగా మేలు చేస్తాయో ప్రధాని మోదీ స్పష్టంగా వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత, పరిపాలనా సామర్థ్యాలను వివరించడం ద్వారా ఆటువంటి నేతతో కలిసి అమరావతి పునర్నిర్మాణం కోసం పనిచేయడంతో ఒనగూరే ప్రయోజనాలను ప్రధాని మోదీ తన ప్రసంగంలో అంతర్లీనంగా వివరించారు. రాష్ట్ర ప్రజల అంచనాల మేరకు ఆధునిక అమరావతితో కూడిన రాష్ట్ర పునర్నిర్మాణానికి సంపూర్ణ మద్దతును ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోదీకి, అమరావతి సభను విజయవంతం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి అభినందనలు. అదే విధంగా తమ అంచనాల మేరకు పూర్తి స్థాయిలో ప్రధాని మోదీ భరోసా పొందిన రాష్ట్ర ప్రజలకు కూడా మంత్రి సత్యకుమార్ శుభాభినందనలు తెలియజేశారు.

# అమరావతికి మంచి రోజులు

## - మంత్రి కొలుసు పార్థసారథి



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రుల చిరకాల స్వప్నం ప్రజా రాజధాని అమరావతికి మంచి రోజులు వచ్చాయని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. అమరావతి పనుల పున:ప్రారంభానికి విచ్చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి హార్దిక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. వైసీపీ పాలనలో దుర్మార్గపు ఎత్తుగడలతో ఉనికే కోల్పోయే పరిస్థితి నుండి అద్భుత రాజధాని సాకారం అవుతుండడం ఆనందదాయకమన్నారు. ప్రధాని రాకతో కోట్లాది మంది ప్రజల హృదయాలు ఉప్పొంగుతున్నాయన్నారు. అమరావతిలో రూ.49,040 కోట్ల పనులకు శ్రీకారం చుట్టిన ప్రధానమంత్రికి ధన్యవాదాలు. రాజధానిలో జీఏడీ టవర్, హెచ్ఓడీ టవర్లు, అసెంబ్లీ భవనం, హైకోర్టు భవనం, ప్రధాన రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, నీటి సరఫరా, విద్యుత్ సరఫరా పనులు ప్రారంభం కానున్నాయన్నారు. అమరావతి పున: నిర్మాణ పనులతో పాటు వేల కోట్ల విలువైన వివిధ కేంద్ర ప్రాజెక్టులను, నాగాయలంకలో క్షిపణి పరీక్షా కేంద్రం, విశాఖలో పీఎం ఏక్తామాల్, తదితర ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించడం రాష్ట్రంలో ప్రగతి తిరిగి పట్టాలు ఎక్కుతోందనడానికి నిదర్శనం. ప్రధాని అందించిన స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా మార్చడానికి కూటమి ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు.

# ప్రధానికి ఘన వీడ్కోలు





గన్నవరం (చైతన్య రథం): అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు పునఃప్రారంభించి తిరుగు ప్రయాణమైన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభం కార్యక్రమం ముగించుకుని శుక్రవారం సాయంత్రం భారత ప్రధానమంత్రి అమరావతి నుంచి హెలికాప్టర్లో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి సాయంత్రం 06:07 గంటలకు చేరుకున్నారు. పార్టీ నాయకులు, అధికారులతో ముచ్చటించిన అనంతరం సాయంత్రం 06:44 గంటలకు భారత ప్రధాని ప్రత్యేక విమానంలో న్యూఢిల్లీకి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రికి సీఎం చంద్రబాబుతోపాటు ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. వీరిలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, హోంమంత్రి వంగలపూడి అనిత, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీలు ఆర్ కృష్ణయ్య, వల్లభనేని బాలశౌరి, కేసినేని శివనాథ్ (చిన్ని), కృష్ణప్రసాద్ తెన్నేటి, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్సీ పి హరిప్రసాద్, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి అనంతరాము, పోలీసు జైల్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డిజి అంజనీకుమార్, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రముఖులు ఘనంగా వీడ్కోలు పలికారు. భారత ప్రధానికి వీడ్కోలు పలికిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రోడ్డుమార్గాన ఉండవల్లిలోని తన నివాసానికి బయలుదేరి వెళ్లారు.











## అమరావతికి ఎంపీ కలిశెట్టి సైకిల్ యాత్ర



విజయనగరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీకి నిదర్శనగా సైకిల్ యాత్ర చేసుకుంటూ అమరావతి సభా ప్రాంగణానికి విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు బయలుదేరారు. శుక్రవారం ఇంద్రకీలాద్రి అమ్మవారిని ఎంపీ అప్పలనాయుడు దర్శనం చేసుకున్నారు. అమ్మవారి దర్శనానంతరం పసుపు రంగు సైకిల్ మీద సైకిల్ యాత్రగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ అప్పలనాయుడు మీడియాతో మాట్లాడారు. జగన్ ప్రభుత్వం రాజధాని పేరిట మూడు ముక్కలాట ఆడిందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు విమర్శించారు. మన రాజధాని ఏదో చెప్పుకోలేని పరిస్థితికి జగన్ తీసుకువచ్చారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో మళ్లీ అమరావతికి పునర్ వైభవం వచ్చిందని ఉద్ఘాటించారు. రాజధానిలో అభివృద్ధి పనులు శరవేగంగా రూపొందుతున్నాయని తెలిపారు. అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ రావడం శుభపరిణామమని అన్నారు. విజయనగరంలో ఇప్పటికే ఎయిర్‌పోర్టు నిర్మాణం, పలు నిర్మాణ పనులు శరవేగంగా ప్రారంభమయ్యాయని తెలిపారు. ఒక ఎంపీగా నగర పౌరుడుగా రైతుబిడ్డగా తెలుగుదేశం పార్టీలో ఎంపీగా ఉన్నందుకు గర్విస్తున్నానని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు చెప్పారు.

## మత్స్యకారులకు అండగా ప్రభుత్వం : భీమిలి ఎమ్మెల్యే గంటా



భీమిలి (చైతన్యరథం): జీవనోపాధి కోసం నిత్యం ప్రమాదాలతో పోరాటం చేసే మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. వేట నిషేధ భృతి కింద నియోజకవర్గంలోని అయిదు గ్రామాలకు చెందిన మత్స్యకారులకు శుక్రవారం రూ.4.05 కోట్లు సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నవరం, చిన్న నాగమయ్యపాలెం, కె.నగరంపాలెం, చిప్పాడ గ్రామాల్లో గతంలో 1700 మందికి రూ.1.70 కోట్ల భృతి అందించగా, ఇప్పుడు 2025 మంది మత్స్యకారులకు రూ.4.50 కోట్ల సాయాన్ని అందించామని వివరించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా వేట నిషేధ భృతిని రూ. 10 వేల నుంచి రూ.20 వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులకు అందిస్తున్న పథకాల్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లి తిరిగి ఇళ్లకు చేరినంత వరకూ వారి కుటుంబాలు భయం అంచున జీవిస్తారన్నారు. చెప్పిన మాట ప్రకారం మత్స్యకార జీవన భృతిని రెట్టింపు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి గంటా పాలాభిషేకం చేయడం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు గంటా నూకరాజు, గాడు వెంకటప్పడు, లొడగల అప్పారావు, శాఖారి శ్రీనివాస్, వై.అనీల్ ప్రసాద్, గొలగాని నరేంద్ర, పాసి నరసింగరావు, కాళ్ల నగేష్ కుమార్, మొల్లి లక్ష్మణరావు, ఎం.సోంబాబు, గరికిన ఎల్లాజీ, మత్స్య శాఖ జేడీ లక్ష్మణరావు, జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, ఎమ్మార్వో రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆ జీవోను చంపేసిందే వైసీపీ : గుమ్మడి



అరకు (చైతన్యరథం): ఉద్యోగుల విషయంలో ఆదివాసీ గిరిజన యువత అధైర్యపడొద్దని.. ఎవరి మాటలు విని, నమ్మి మోసపోవద్దని.. వైసీపీ రాజకీయ ఆటలో నిరుద్యోగ యువత పావులుగా మారొద్దని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. అరకులో ఆదివాసీ విద్యార్థుల బంద్‌పై మంత్రి సంధ్యారాణి స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలోనే గిరిజనులకు న్యాయం జరుగుతుందని అన్నారు. 16,437 డీఎస్సీ పోస్టుల్లో 2,024 పోస్టులు గిరిజనులకే కేటాయించడం జరిగిందని చెప్పారు. ఇప్పుడు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ క్యాన్సిల్ చేయమని డిమాండ్ చేయడం భావ్యమా అని ప్రశ్నించారు.

**వైసీపీ ఆ జీవోను చంపేసింది..**

జీవోనెం. 3ను పూర్తిగా నిర్వీర్యం చేసి, ఆ జీవోను చంపేసింది గత వైసీపీ ప్రభుత్వమేనని, వైసీపీ హయాంలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా తీయని వారి మాటలు నమ్మవద్దని మంత్రి గమ్మిడి సంధ్యారాణి అన్నారు. జీవో నెం.3కి ప్రత్యామ్నాయ జీవోను తీసుకువస్తామనే మాటకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

### అమరావతి పునఃప్రారంభోత్సవ సభ..

## భారీగా తరలివచ్చిన ఎన్నారైలు

అమరావతి రీస్టార్ట్ కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు లక్షలాది మంది ప్రజలు తరలి వచ్చారు. ఇక టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలకు చెందిన కీలక నేతలతో పాటు విదేశాల నుంచి టీడీపీ ఎన్నారై నేతలు కూడా భారీ సంఖ్యలో హాజరయ్యారు. అమెరికా, గల్ఫ్ దేశాలు (సౌదీ అరేబియా, కువైట్, బెహ్రాయిన్, దుబాయ్, కతర్, ఒమన్), యూకే, ఆస్ట్రేలియా, సింగపూర్, మలేసియా దేశాల నుంచి ఎన్నారైలు అమరావతికి తరలివచ్చారు. ఎన్నారై మీడియా కోఆర్డినేటర్ సాగర్ దొడ్డపనేని, గల్ఫ్ ఎన్నారై టీడీపీ అధ్యక్షులు రాధాకృష్ణ, ఎన్నారై గల్ఫ్ కంట్రీస్ నేతలు రహమతుల్లా, బాషా, బాలకృష్ణ, పలువురు ఎన్నారై టీడీపీ నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా ఎన్నార్టీ ఐకాన్ టవర్స్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులు పునఃప్రారంభం కాబోతోన్న సంగతి తెలిసిందే. ప్రధాని వంటి డైనమిక్ లీడర్ చేతుల మీదుగా ఎన్నార్టీ ఐకాన్ టవర్స్ నిర్మాణ పనులు రీలాంచ్ కాబోతుండడం తమకు గొప్ప గౌరవమని ఎన్నారైలు అభిప్రాయపడ్డారు. ఐకాన్ టవర్స్ ప్రాజెక్టు రీలాంచ్ కాబోతుండడంపై ఏపీ ఎన్నార్టీ ఎక్స్ ఛైర్మన్ డాక్టర్ రవి వేమూరు హర్షం వ్యక్తం చేశారు.



## నేటి నుంచి ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రూప్ 1 సర్వీస్ పోస్టుల భర్తీకి 2023 నోటిఫికేషన్ జారీ అవగా.. ఇప్పటికే ప్రిలిమినరీ పరీక్షలు పూర్తైనాయి. ఇక మెయిన్స్ పరీక్షలు నేటి నుంచి జరగనున్నాయి. ఈ పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్లు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) తెలిపింది. విశాఖ, విజయవాడ, తిరుపతి, అనంతపురంలోని మొత్తం 13 పరీక్ష కేంద్రాల్లో దాదాపు 4,496 మంది అభ్యర్థులు ఈ పరీక్షలు రాయనున్నట్లు పేర్కొంది. విశాఖపట్నంలో 1190 మంది, విజయవాడలో 1801 మంది, తిరుపతిలో 911 మంది, అనంతపురంలో 594 మంది చొప్పున అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు వెల్లడించింది. ఏర్పాట్లపై ఏపీపీఎస్సీ కార్యదర్శి పి రాజబాబు మే 1న ప్రకటన విడుదల చేశారు.

ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు మే 3 నుంచి 9 వరకు పరీక్షలు జరుగుతాయి. రోజూ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ పరీక్షలు ఉంటాయి. పరీక్ష నిర్వహణ సమయం ముగిసే వరకు అభ్యర్థులను బయటకు పంపించం. నాలుగు జిల్లాల కలెక్టర్లు ఈ పరీక్షలను పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 8.30 నుంచి 9.30 గంటల్లోగా తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలలోకి వెళ్లాలని పేర్కొంది. అంటే అరగంట ముందుగానే అభ్యర్థులను లోనికి అనుమతిస్తారు. ఆలస్యమైతే సహేతుక కారణాలు చూపితే 9.45 గంటల వరకూ అనుమతిస్తారు. ఆ తర్వాత వచ్చిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తోపాటు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు.

ఇక గత గ్రూప్ 1 మాదిరి ఈ సారి కూడా ట్యాబ్‌ల ద్వారా గ్రూప్ 1 మెయిన్స్ ప్రశ్నపత్రాలు అందజేయనున్నారు. ఇన్విజిలేటర్లు అందజేసిన బుక్‌లెట్‌లలోనే అభ్యర్థులు జవాబులు రాయాల్సి ఉంటుంది. బుక్‌లెట్లపై ఆన్సర్లు రాసేందుకు బ్లాక్ లేదా బ్లూ బాల్‌పాయింట్ పెన్ను మాత్రమే వాడాలని, సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లను కేంద్రాల్లోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించబోమని కమిషన్ పేర్కొంది.

## సిక్కోలులో భారీ వర్షం... అకాల వర్షానికి అన్నదాత అగచాట్లు



శ్రీకాకుళం (చైతన్యరథం): జిల్లాలో గురువారం రాత్రి జోరువాన కురిసింది. ఉరుములు.. మెరుపులతో ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ తీవ్రతతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. రాత్రి పది గంటల సమయంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. శ్రీకాకుళం, ఎచ్చెర్ల తదితర ప్రాంతాల్లో ఈదురుగాలులతో భారీ వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది. రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కొన్నిచోట్ల ఇళ్లలోకి వర్షపునీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈదురుగాలులు బలంగా వీయడంతో శ్రీకాకుళంలో పలుచోట్ల హోర్డింగ్‌లు విరిగిపడ్డాయి. శ్రీకాకుళం రూరల్‌తోపాటు పలుచోట్ల చెట్ల కొమ్మ లు విద్యుత్ వైర్లపై పడ్డాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో సుమారు రెండున్నర గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అంతటా అంధకారం అలుముకుంది. అకాల వర్షాలకు రైతన్నలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## రేషన్ కార్డుపై జూన్ 1 నుంచి సబ్సిడీపై కందిపప్పు, రాగులు

అమరావతి (చైతన్యరథం): జూన్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాల్లో సరుకులతో పాటు సబ్సిడీపై కందిపప్పు, ఉచితంగా రాగులు ఇచ్చేందుకు పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు చేస్తోంది. మూడు నెలలకు సరిపడా కందిపప్పు, ఏడాదికి సరిపడా రాగులను సేకరించేందుకు ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించింది. రేషన్ కార్డుదారులతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఐసీడీఎస్ లబ్ధిదారులకు జూన్, జూలై, ఆగస్టు నెలలకు సరిపడేలా 500 కోట్ల విలువైన 47వేల 037 టన్నుల కందిపప్పు, 100 కోట్లకుపైగా విలువైన 25 వేల టన్నుల రాగులు, 43వేల 860 టన్నుల పంచదార సేకరణకు ఈ-ప్రొక్యూర్‌మెంట్ విధానంలో ఎన్‌ఈఎంఎల్ పోర్టల్ ద్వారా టెండర్లు ఆహ్వానించింది. ప్రస్తుతం రాష్ట్రంలో 1.46 కోట్లకుపైగా రేషన్‌కార్డుదారులు ఉన్నారు. వీరందరికీ రేషన్ షాపుల ద్వారా అందించే బియ్యానికి బదులుగా రాగులను ఉచితంగా పొందే అవకాశం కూడా కల్పిస్తున్నారు. వచ్చే నెల నుంచి రేషన్ కార్డుల్లో మార్పు చేర్పులు చేసి ఏటీఎం సైజులో, క్యూఆర్ కోడ్‌తో జారీ చేసేందుకు ఏపీ సర్కారు సిద్ధమవుతోంది. ఇటీవల పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ విషయాన్ని ప్రకటించారు.



## అమరావతికి తరలి వెళ్లిన భీమవరం కుటమి నాయకులు



భీమవరం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు భీమవరం నియోజకవర్గం నుండి అమరావతి పునప్రారంభ వేడుకకు 2 వేలమంది కూటమి నాయకులు స్థానిక ప్రజలు తరలి వెళ్లారు. భీమవరం పాత బస్టాండ్ వద్ద పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి అమరావతి బస్సుల ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ...
భారత ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్‌లతో నిర్వహిస్తున్న అమరావతి పునః ప్రారంభ మహాసభకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి 150 బస్సులలో ప్రజలు తరలి వెళుతున్నారని ప్రతి బస్సులో వారికి కావలసిన ఆహార పదార్థాలు త్రాగునీరు ఓఆర్ఎస్ మహిళా పోలీస్, వైద్య సహాయకులు, మున్సిపల్ అడ్మిన్ సచివాలయ కార్యదర్శిల సమన్వయంతో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా జాగ్రత్తలు తీసుకుని అమరావతి పునఃప్రారంభ మహాసభను విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కుటమి నాయకులు టీడీపీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్ధసారథి మాట్లాడుతూ...
భీమవరం నియోజవర్గం నుండి భారీ ఎత్తున బస్సులలోనూ కార్లలోనూ ప్రజలు కూటమి నాయకులు అత్యంత ఉత్సాహంతో ప్రధాని మోడీ అమరావతి పునః ప్రారంభ వేడుకల్లో పాల్గొంటున్నామని ప్రధాని చేతులమీదుగా రాజధానిలోని హైకోర్టు రాష్ట్ర సచివాలయం ఇతర ప్రభుత్వ సముదాయాలకు శంకుస్థాపనలు చేయడంపట్ల రాష్ట్ర ప్రజలు సంతోషాన్ని హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. టిడిపి కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ... ప్రపంచం గర్వించదగ్గ రాష్ట్ర రాజధాని అమరావతి పునప్రారంభ వేడుకకు రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాదిమంది హాజరవుతున్నారని తెలిపారు.
ఈకార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు భారతీయ జనతా పార్టీ పట్టణ తూర్పు పశ్చిమ అధ్యక్షులు ఓబిలిశెట్టి ప్రసాద్ అడబాల శివ కూటమి నాయకులు చెరుకూరి కృష్ణంరాజు ఉప్పులూరి చంద్రశేఖర్ గంటా త్రిమూర్తులు నేదునూరి గంగాధర్ తిలక్ కోరిపల్లి శ్రీనివాసరావు చోడిశెట్టి నారాయణస్వామి పులూరి పూర్ణచంద్రజోషి ఎండి ఫిరోజ్ కోరాడ అంజి భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి సహాయ కమిషనర్ రామకృష్ణ మెప్మా సిటీ మేనేజర్ సుధాకర్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు నేరుగా పెన్షన్లు అందజేస్తున్న : వేగుళ్ల జోగేశ్వరరావు



మండపేట (చైతన్యరథం::)కూటమి ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతినెలా 1న పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్టు మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వర రావు అన్నారు. ఏడిదలో గురువారం జరిగిన పెన్షన్ల పంపిణీలో నూతనంగా మంజూరైన పింఛన్‌లను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు పర్వతిన వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొనా సత్య నారాయణ, వార్డు ఇన్‌చార్జిలు బి.రామకృష్ణ తదితరుల సారధ్యంలో వార్డులో పింఛన్ల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా జోగేశ్వరరావు మాట్లాడుతూ... ఇచ్చిన మాట ప్రకారం నెలలోని మొదటి రోజునే రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్లు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇబ్బందుల్లో ఉన్నప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తుందన్నారు.

## అవ్వకు పింఛను... మంత్రికి దీవెన



పాలకొల్లు (చైతన్యరథం): పూలపల్లిలో గురువారం మంత్రి నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, సచివాలయ సిబ్బందితో కలిసి వృద్ధులకు పింఛన్లు అందజేశారు. దమ్మా అప్పల నరసమ్మ అనే అవ్వ ఇంటికి వెళ్లి పింఛన్ అందిస్తూ అవ్వా బాగున్నావా? అంటూ మంత్రి పలకరించారు. వృద్ధురాలు వచ్చావా నాయనా అనగానే.. నన్ను గుర్తుపట్టావా అని మంత్రి నిమ్మల అడిగారు. బాబా నీవు రామానాయుడువే కదా గుర్తుపట్టాను.. అనగానే స్థానికులు చప్పట్లు కొట్టారు. 97 ఏళ్ల వయసులో కళ్లు నలుపుకుంటూ చూస్తూ, ఆయన మాటను గుర్తుపట్టడంతో అందరూ ఆశ్చర్యానికి గురయ్యారు. స్థానికులు మంత్రితో మాట్లాడుతూ మీరు ఈ అవ్వకు బాగా తెలుసని, కరోనా సమయంలో సైకిల్‌పై మా వీధికి వచ్చి అందరితో పాటు అవ్వను పలకరించి బియ్యం, సరుకులు, కూరగాయలు అందించారని, అప్పటి నుంచీ బాగా గుర్తుండిపోయారని చెప్పారు. అవ్వకు పింఛన్ అందించగా నీవు చల్లగా ఉండాలంటూ మంత్రిని అవ్వ దీవించింది. మంత్రి నిమ్మల వెంట ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్ తదితరులు ఉన్నారు.

## ప్రధాని మోడీకి సాదర స్వాగతం పలికిన యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): ప్రపంచ దేశాధినేతల మన్ననలు పొందిన మన దేశ ప్రధాని నరేంద్ర మోడీకి గన్నవరం విమానాశ్రయంలో ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రారంభించేందుకు దేశ రాజధాని న్యూఢిల్లీ నుంచి రాష్ట్ర రాజధాని అమరావతికి వచ్చేందుకు శుక్రవారం మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీకి ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సాదర స్వాగతం పలికారు. ప్రధానికి స్వాగతం పలికేందుకు విమానాశ్రయానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఈ సందర్భంగా యార్లగడ్డ కొద్దిసేపు ముచ్చటించి గన్నవరం నియోజకవర్గ సమస్యలను ఆయనకు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి వాటి పరిష్కారాన్ని కృషి చేస్తానని యార్లగడ్డకు హామీ ఇచ్చారు. అనంతరం ప్రధాని ఇక్కడ నుంచి ప్రత్యేక హెూదాలో అమరావతి బయలుదేరి వెళ్లారు. సాయంత్రం తిరిగి ప్రయాణంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ప్రధానికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వీడ్కోలు పలికారు. అనంతరం ప్రధాని మోడీ వాయుసేన ప్రత్యేక విమానంలో న్యూ ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

## రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం




ఏలూరు (చైతన్యరథం): ఏలూరు జిల్లా లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామం నుండి అమరావతి పునర్నిర్మాణం ప్రజా రాజధాని అమరావతి పనులను ప్రారంభించడానికి వస్తున్న ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభకు ధర్మాజీగూడెం నుంచి అధిక సంఖ్యలో కూటమి నాయకులు బయలుదేరి వెళ్లారు. అమరావతి సభకు బయలుదేరుతున్న బస్సుకు జెండా ఊపి ప్రారంభించారు. చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఐదు కోట్ల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అమరావతి నిర్మాణం జరిగి తీరుతుందన్నారు.

## కాకినాడలో ప్రారంభమైన బీచ్ కబడ్డి పోటీలు

కాకినాడ (చైతన్యరథం): సూర్యారావుపేట వద్ద సముద్ర తీరం ఎన్టీఆర్ బీచ్ లో రాష్ట్ర స్థాయి 13వ బీచ్ కబడ్డి పోటీలు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే పంతం నానాజీ, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, కేఎంసీ కమిషనర్ భావన పోటీలను ప్రారంభించారు. శుక్రవారం నుంచి ఈ నెల 4వ తేదీ వరకు మూడు రోజులపాటు పోటీలు జరగనున్నాయి. రాష్ట్రంలోని ఉమ్మడి 18 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారు. కాకినాడ జిల్లాలో తొలిసారిగా రాష్ట్ర స్థాయి బీచ్ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు. మ్యాచ్లను తిలకించేందుకు అతిథులు, పర్యాటకుల కోసం ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేశారు. ప్రతిరోజూ సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు ఫ్లడ్ లైట్ల వెలుగులో పోటీలు నిర్వహిస్తారు.

## గర్వించదగ్గ ఘట్టం: కేంద్ర మంత్రి పెమ్మసాని



అమరావతి (చైతన్యరథం): "రాజధాని అమరావతి పునః ప్రారంభ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి పాల్గొనడం ఒక గొప్ప గౌరవంగా, గర్వించదగ్గ ఘట్టంగా భావిస్తున్నాను." అని గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఉన్నారు. అమరావతిలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విమానయాన శాఖ శ్రీ రామ్మోహన్ నాయుడు, పురపాలక శాఖ మంత్రి నారాయణ తదితరులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున, ముఖ్యంగా గుంటూరు జిల్లా ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. మోదీ మద్దతుతో, ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు దూరదృష్టితో కళ్యాణ్ నిరంతర కృషితో, అమరావతి ప్రపంచస్థాయిలో నిలవబోతున్న ప్రదేశంగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## మోదీ సభకు హాజరైన మన్నవ మోహనకృష్ణ



ఆంధ్రుల కలల రాజధాని అమరావతి పునః ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన అమరావతిలో జరిగిన ప్రజా రాజధాని అమరావతి పునః ప్రారంభోత్సవ భారీ బహిరంగ సభలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ.

## యేదుపాటి రామయ్య ఆధ్వర్యంలో తరలిన కార్యకర్తలు




విజయవాడ (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ 41, 42 డివిజన్ పరిధిలోని డివిజన్ అధ్యక్షులు పత్తి నాగేశ్వరరావు, శివాజీ, ప్రధాన కార్యదర్శిలు, బూత్ ఇన్‌ఛార్జ్‌లు, అనుబంధ కమిటీ నాయకులతో కలిసి డ్వాక్రా మహిళలు తెలుగుదేశం, జనసేన, బీజేపీ కార్యకర్తలతో కలిసి అమరావతికి తరలి వెళ్లిన క్లస్టర్ ఇన్‌ఛార్జ్ యేదుపాటి రామయ్య. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు నెలకుర్తి వెంకటరావు, డివిజన్ కార్యదర్శి పెద్ది సతీష్, పెరికె నాగభూషణం, ఇరపాణి హనుమంతు, పచ్చవ మల్లికార్జున, అలీ, మైనంపాటి రమేష్, రెహ్మాన్, నజీబ్, ఉంగరాల సతీష్ పాల్గొన్నారు.

## ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి కోడెల

●ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): నవ్యాంధ్ర తొలి సభాపతి, మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నాయకులు డాక్టర్ కోడెల శివప్రసాదరావు తెలుగు ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని పల్నాటి పులిగా ప్రజల హృదయాల్లో చిరస్మరణీయులుగా నిలిచిన గొప్ప వ్యక్తి అని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు కొనియాడారు. శివప్రసాద్ జయంతి సందర్భంగా నరసరావుపేట లింగంగుంట రోడ్డు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన కోడెల శివప్రసాద్‌రావు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీవీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి పున: నిర్మాణం రోజున మహా నాయకుడి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. పల్నాడు జిల్లా అభివృద్ధిలో కోడెల శివప్రసాదరావు చెరగని ముద్ర వేసుకున్నారని, త్రాగునీరు, విశాలమైన రోడ్లు, స్మశానవాటికలు, డ్రైనేజీ తదితర అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేశారన్నారు. కోటప్పకొండ పుణ్యక్షేత్రాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దిన ఘనత కోడెలకే దక్కుతుందన్నారు. తెలుగుదేశం పార్టీలో, ప్రభుత్వంలో అనేక పదవులు చేపట్టి ఉమ్మడి రాష్ట్రంలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారని, ఆయన అందించిన సేవలను తెలుగు ప్రజలు మరువలేనన్నారు. కోడెల శివప్రసాదరావు ప్రాతినిధ్య వహించిన నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో ఆయన చేసిన అభివృద్ధి ఫలాలను నేటికీ ప్రజలు అనుభవిస్తున్నారని తెలిపారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్, శివరాం, శాసనసభ్యులు అరవిందబాబు, మక్కెన మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానికి స్వాగతం పలికిన ఎంపి కేశినేని శివనాథ్

●భావితరాల భవిష్యత్తు అమరావతి రాజధాని

●డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే ఆంధ్రుల రాజధానికి మళ్లీ జీవం



గన్నవరం (చైతన్యరథం): అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులకి శంకుస్థాపన చేసేందుకు శుక్రవారం విచ్చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి గన్నవరంలోని విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఘన స్వాగతం పలికారు. కేరళలోని తిరువనంతపురం నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రాయానికి పీఎం మోదీ చేరుకున్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి, రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్నందుకు పీఎం నరేంద్రమోదీకి ఎంపి కేశినేని శివనాథ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అమరావతి రాజధాని భావితరాల భవిష్యత్తుగా తయారు కానుందని ఒక ప్రకటనలో పేర్కొన్నరు. గత ప్రభుత్వ దుర్మార్గ పాలన వల్ల ఆగిన పోయిన రాజధాని నిర్మాణ పనులకి డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల మళ్లీ జీవం వచ్చిందన్నారు. ఐదు కోట్ల మంది ప్రజల కల సాకారం కానుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో గ్లోబల్‌సిటీగా అమరావతి అవతరించనుందని పేర్కొన్నారు.

## అమరావతి పున:ప్రారంభ వేడుకకు వెళ్లే బస్సుల్ని ప్రారంభించిన ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): రాజధానిలో నేడు అంగరంగ వైభవంగా జరగనున్న అమరావతి పున: నిర్మాణ పనులు ప్రారంభ వేడుకకు ప్రజల్ని తీసుకెళుతున్న బస్సుల్ని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ల నుంచి సభకు బయలుదేరిన బస్సుల్ని ప్రారంభించిన ప్రత్తిపాటి, సభకు వెళ్లేవారికి ఇబ్బంది లేకుండా బస్సుల్లో చేసిన ఏర్పాట్లను పరిశీలించి, సంతృప్తి వ్యక్తంచేశారు. అమరావతి వెళ్లే ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఆహారం, తాగునీరు అందించాలని, మార్గమధ్యంలో బాగా నీడ ఉన్న చోట బస్సులు ఆపి విశ్రాంతి తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. బస్సుల్లో వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచాలని, రాజధాని సభను విజయవంతం చేసి, సంతోషంగా తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, సిఐ రమేష్, టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, గంగా శ్రీనివాసరావు, మద్దుమాల రవి, గట్టినేని రమేష్, తుబాటి శ్రీహరి, వెంకటేశ్వరరావు, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేటలో కోడెల 77వ జయంతి

- పాల్గొన్న మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే చదలవాడ, ఎంపీ శ్రీకృష్ణదేవరాయులు తదితరులు



నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసనసభాపతి కోడెల శివప్రసాద్‌రావు 77వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు రాష్ట్ర గ్రంథాలయాల పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పార్టీ నేతలు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నరసరావుపేట మండలం లింగంగుంట్ల ప్రభుత్వ వైద్యశాల నందు ఏర్పాటు చేసిన కోడెల శివప్రసాద్‌రావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు రాష్ట్ర గ్రంథలయాల పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడెల శివరాం రాష్ట్ర డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయ గుప్తా కపిలవాయి విజయకుమార్ పాల్గొని కోడెల విగ్రహన్ని ఆవిష్కరించారు. విగ్రహనికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. నాయకులు కోడెల చేసిన అభివృద్ధి కార్యక్రమాలను చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం కోడెల శివప్రసాద్‌రావు జయంతి సందర్బంగా అల్లూరివారిపాలెం గ్రామంలో తెలుగుయువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని నాయకులు ప్రారంభించారు.

## మహానగరంగా అమరావతి నిర్మాణం... చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనం

●గన్నవరం రంగన్నగూడెం నుంచి అమరావతి పునఃప్రారంభ సభకు భారీగా తరలివెళ్ళిన రైతులు, మహిళలు




గన్నవరం (చైతన్యరథం): అమరావతి రూపంలో ఒక మహానగరాన్ని నిర్మించుకునే అవకాశం ఆంధ్రప్రదేశ్‌కు దక్కడం చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనమని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు శుక్రవారం అమరావతిలో జరుగుతున్న అమరావతి ప్రజా రాజధాని పునఃప్రారంభ సభకు రంగన్నగూడెం నుంచి ఉదయం 4 బస్సులలో 200 మంది రైతులు, డ్వాక్రా మహిళలు, ఉపాధి హామీ పథకం సభ్యులు భారీ ఎత్తున తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా రంగన్నగూడెం కూడలిలో గ్రామ ప్రముఖులు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, ఎం.పి.సి.ఎస్. అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు తదితరులు ఎన్.డి.ఎ. కూటమి తెలుగుదేశం, బి.జె.పి., జనసేన జెండాలను ఊపి బస్సులను సాగనంపారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో అమరావతిని విధ్వంసం చేయటం వల్ల 2 లక్షల కోట్ల రూపాయల విలువైన 130 పరిశ్రమలు, ప్రఖ్యాత వ్యాపార, విద్యా సంస్థలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోవటంతో లక్షలాదిమంది యువకులు ఉద్యోగాలు కోల్పోయారని, అమరావతి రైతులు 1632 రోజులు అలుపెరుగని పోరాటం చేసి అమరావతిని చెక్కు చెదరకుండా నిలిపారని, ఎన్.డి.ఎ. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ 10 నెలల కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలన దక్షత వలన ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆధ్వర్యంలో ప్రపంచబ్యాంకు, ఎ.డి.బి.ల నుంచి అమరావతికి 15వేల కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేయటం, జర్మనీకి చెందిన కె.ఎఫ్. డబ్ల్యు. నుంచి 5 వేల కోట్లు, హడ్కో నుంచి రు.15,400 కోట్లు రుణాలు రావటం హర్షణీయమన్నారు.

## అశేష జనవాహినితో మోడీ సభకు పెదకూరపాడు కూటమి నేతలు

అమరావతి రాజధాని పునః ప్రారంభం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ సభలో పాల్గొనేందుకు పెదకూరపాడు నియోజకవర్గ నుండి అశేష జనవాహినితో హాజరైన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్.



# అమరావతి సభకు తరలిన గుంటూరు పశ్చిమ ప్రజలు



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రుల కలల రాజధాని అమరావతి పునః నిర్మాణం చరిత్రాత్మక ఘట్టానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుండి వేలాది మంది ప్రజలు బస్సుల్లో బయల్దేరి వెళ్ళారు. తొలుత నల్ల చెరువు రోడ్డులో బస్సులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి జెండా ఊపి ప్రారంబించారు. సుమారు 400 బస్సులో 25 వేల మంది ప్రజలతో 26 డివిజన్ల నుండి బయల్దేరి వెళ్ళారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన సమయంలో ప్రజలందరూ ఈ రాష్ట్రాన్ని గాడిన పెట్టే సత్తా ఉన్న నాయకుడు నారా చంద్రబాబునాయుడు అని నమ్మి గెలిపించారని వారి ఆకాంక్షలకు అనుగుణంగా రాజధానికి నిర్మాణానికి పూనుకొని సచివాలయం, అసెంబ్లీ, హై కోర్టు, సీడ్ యాక్సిస్ రోడ్లు, కేంద్ర విద్యా సంస్థలను తీసుకొచ్చి అభివృధి చేశారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గుర్తు చేశారు. ఒక దుర్మార్గుడు రాజధాని రైతులను అణగదొక్కి, రాజధానిని చంపేసే, కుట్రకు పాల్పడిన జగన్ రెడ్డిని ప్రజలు బంగాళఖాతంలో విసిరేశారన్నారు. తిరిగి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి పునః నిర్మాణముకు రూ.50వేల కోట్లతో నరేంద్రమోదీ సహకారంతో రాబోయే 3 సంవత్సరాలలో పూర్తయ్యి ప్రపంచ ముందు సగర్వంగా నిలబడిపోతుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి మరియు ఎన్డీయే కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శ్రీగోవిందరాజస్వామివారి ఆలయంలో

# ఘనంగా భాష్యకార్ల సాత్తుమొర

తిరుపతి, (చైతన్యరథం): శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయంలో10 రోజుల పాటు జరిగిన భాష్యకార్ల ఉత్సవాలు శుక్రవారం సాత్తుమొరతో ముగిశాయి.ఇందులో భాగంగా ఉదయం 7:30 నుండి 9 గంటల వరకు స్వామి వారు ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించారు. అనంతరం స్వామివారికి తిరుమంజనం, ఆస్థానం, సాత్తుమొర నిర్వహించారు.భగవద్ రామానుజులు విశిష్టాద్వైత సిద్ధాంతపరంగా మీమాంస గ్రంథానికి శ్రీభాష్యం పేరుతో వ్యాఖ్యానం చేశారు. అందుకే భాష్యకారులుగా ప్రసిద్ధిచెందారు.భగవద్ రామానుజులు దేశమంతటా సంచరించి శ్రీవైష్ణవతత్వాన్ని పరిపుష్టం చేస్తూ ప్రచారం చేశారు. దేశంలోని అనేక శ్రీవైష్ణవక్షేత్రాల జీర్ణోద్ధరణ, అభివృద్ధి చేయడంతోపాటు ఆలయ పూజాది కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. శ్రీవారి ఆలయంలో వైఖానస ఆగమం ప్రకారం శ్రీ రామానుజాచార్యులు ప్రవేశపెట్టిన కైంకర్యాలు, క్రతువులు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. జీయర్ మఠం ఏర్పాటుతో పాటు శ్రీవారి ఆలయంలో ఉప ఆలయాల



నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠ, పలు నైవేద్యాల సమర్పణ, ఆళ్వార్ దివ్యప్రబంధ పాశురాల పారాయణం, నాలుగు మాడ వీధుల ఏర్పాటు, పూర్ణకుంభ స్వాగతం, ఆచార్య పురుషుల నియామకం వంటి వాటిన రామానుజాచార్యులు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శాంతి, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యల భక్తులు పాల్గొన్నారు





# నేడు రెండు డయాలసిస్ కేంద్రాల ప్రారంభం

## నేడు వింజమూరు, పొదలకూరుల్లో ఆరోగ్య మంత్రి సత్యకుమార్ పర్యటన

## పాల్గొంటున్న ఎమ్మెల్యేలు సోమిరెడ్డి, కాకర్ల

వింజమూరు, (చైతన్యరథం): రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శనివారం జిల్లాలో పర్యటించనున్నారు. శనివారం ఉదయం కావలి నుంచి బయలుదేరి 9 గంటలకు మంత్రి వింజమూరు చేరుకుంటారు. వింజమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన డయాలసిస్ కేంద్రాన్ని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి మంత్రి ప్రారంభిస్తారు. వింజమూరు నుంచి ఉదయం 11.45 గంటలకు నెల్లూరు చేరుకుని జయభారత్ ఆసుపత్రిలో నూతన విభాగాల ప్రారంభ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటలకు పొదలకూరు చేరుకుని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో కలిసి పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ కేంద్రాన్ని మంత్రి ప్రారంభిస్తారు. అనంతరం పొదలకూరు మీదుగా తిరుపతికి వెళతారు.

# అమరావతి సభ అదిరింది

## గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, (చైతన్యరథం): అమరావతి మోదీ సభ విజయవంతం కావడం పట్ల గిద్దలూరు ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. తమవంతు సహకరించిన నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. దేశ ప్రధానినరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతిలో జరిగిన పునఃప్రారంభ సభ అఖండ విజయవంతంగా ముగిసిందని ఆయన పేర్కొన్నారు. ఈ మహాసభలో గిద్దలూరు నియోజకవర్గానికి చెందిన కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనడం గర్వకారణమని శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి నాయకుడు, కార్యకర్త, అభిమానికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# అగ్ని ప్రమాద బాధితురాలికి ఆర్థికసాయం

## పరామర్శించిన నుడా చైర్మన్

నెల్లూరు సిటీ, (చైతన్యరథం): నియోజకవర్గంలోని జెండా వీధిలో షార్ట్ సర్క్యూట్ సంభవించి ఎండీ ఫరూక్ కుటుంబం వీధిన పడింది. స్థానిక టీడీపీ నేతల ద్వారా విషయం తెలుసుకున్న నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. అక్కడి నుంచే ఎమ్మార్వోకి ఫోన్ చేసి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం నుంచి సాయం అందేలా కృషి చేస్తానని ఆ కుటుంబానికి కోటంరెడ్డి భరోసా ఇచ్చారు.



# నాటి మాస్టారు... నేటి మా 'స్టారు'

## ఎమ్మెల్యే కావ్య చొరవకు జనం స్పందన

కావలి, (చైతన్యరథం): ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి చేపట్టిన వినూత్న కార్యక్రమం 70 ఏళ్లుగా దుర్గంధంతో పేరుకుపోయిన



ఆనపగుంటను ప్రక్షాళన చేసి వాకింగ్ ట్రాక్ నిర్మించే బృహత్తర కార్యక్రమానికి అక్కడ నివసించే ప్రజలందరూ నీరాజనాలు పలుకుతున్నారు. అడిగిన వెంటనే ప్రజల సమస్యను ఇబ్బందులను అర్థం చేసుకున్న కావలి శాసనసభ్యుడు యుద్ధప్రాతిపదికన అనపగుంట ప్రక్షాళన కార్యక్రమాన్ని చేపట్టారు.. ఈ సందర్భంగా ఆయన ప్రక్షాళన పనులను దగ్గరుండి పర్యవేక్షించి మున్సిపల్ అధికారులకు తగు ఆదేశాలను జారీ చేశారు.. ఇది అక్కడ ప్రజలకు శాశ్వత పరిష్కారంగా ఉండాలని తిరిగి ఎటువంటి నీరు నిల్వ ఉండకూడదని అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు స్పందిస్తూ కార్యక్రమాన్ని చేస్తున్నందుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఉద్యోగులకు కూటమి ప్రభుత్వమే అండ

## తప్పుడు మాటలతో ఉద్యోగులను మభ్య పెట్టొద్దు

## ఉద్యోగ పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డిపై

## ఇరిగేషన్‌శాఖ ఎన్జీవో నేత పి.కుమార స్వామి ఫైర్

చిత్తూరు, (చైతన్యరథం): రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర ఉద్యోగ, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి చిత్తూరు పర్యటనసందర్భంగా చేసిన ఆరోపణలను ఉమ్మడి చిత్తూరు జిల్లా ఇరిగేషన్ శాఖ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు పి కుమార్ స్వామి యాదవ్ ఖండించారు. గత వైకాపా ప్రభుత్వం ఉద్యోగులకు ఏదో మేలు చేసిందని, కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తుందంటూ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడు రోజుల్లో సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తారని నాటి వైకాపా ఇచ్చిన హామీ ఏమైందని ఐదేళ్లలో ఎప్పుడైనా ప్రశ్నించారా అని నిలదీశారు. గత ప్రభుత్వం ఉద్యోగుల కనీస హక్కులను కలరాసిందని, పిఆర్సీ ఫిట్మెంట్ తగ్గించి ఇచ్చినపుడు కనీసం నోరు విప్పారా అని నిలదీశారు. జీపీఎస్ రుణాలను నిలిపివేశారని, రుణాలు అందక ఎంతోమంది పెళ్లిళ్లు రద్దు చేసుకున్న విషయం తెలిసి కూడా అప్పుడు ఎందుకు మీరు ప్రభుత్వాన్ని ప్రశ్నించలేదన్నారు. ఉద్యోగులకు ఒకటవ తేదీ జీతాలు ఎందుకు ఇవ్వాలంటూ మంత్రులు అవహేళన చేయడం ఎవరు మర్చిపోలేదన్నారు. నాటి ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల స్వేచ్ఛను హరిస్తూ, కనీసం సమావేశాలు పెట్టాలనుకున్నా పోలీసులతో ఎలా వేధించారో మీకు తెలియదా అని ప్రశ్నించారు. అక్రమ కేసులు పెట్టి, గృహనిర్బంధాలు చేసి, నోటీసులు ఇచ్చి ఉద్యోగులను వేధించినప్పుడు మీరు ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులను ఒకటి రెండు తేదీల్లోనే వేతనాలు వస్తున్నాయని విషయం ఓ ఉద్యోగిగా మీకే తెలుసన్నారు. మరి గత ప్రభుత్వంలో 20వ తేదీ దాటిన తరువాత జీతాలు వచ్చినప్పుడు ఉద్యోగుల పక్షాన మీరు ఎందుకు ప్రశ్నించలేదన్నారు. రాష్ట్రంలో ఉద్యోగుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం బకాయిలు చెల్లించకుండా ఉంచిన సొమ్ములను ప్రస్తుత ప్రభుత్వం చెల్లిస్తోందని ఉద్యోగుల జీపీఎఫ్ రుణాలు రూ.650 కోట్లు చెల్లించిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉద్యోగులకు త్వరలోనే ఒక మంచి పిఆర్సీ వస్తుందని స్పష్టం చేశారు. ఉద్యోగుల పట్ల ప్రేమ ఉన్నట్లు నటిస్తూ చేసే తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు.

# సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు భూమిపూజ

## పాల్గొన్న టీడీపీ నేతలు ధర్మవరం సుబ్బారావు, డాక్టర్ గణేష్

నెల్లూరు, (చైతన్యరథం): రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్‌ఆధ్వర్యంలో, శుక్రవారం 47 డివిజన్, చిన్న బజార్, స్టేట్ బ్యాంక్ సందు డ్రైనేజ్, రోడ్డు పనులకు స్థానిక ప్రజలు, 49 డివిజన్ ఇంచార్జ్ ఖాదర్ భాషా, పొలిటికల్ టీం, మహిళా టీం, యూత్ టీంతో కలిసి భూమి పూజ చేశారు. ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ త్వరలో మంత్రి పొంగూరు నారాయణ ఆయన కుటుంబ సభ్యులు డాక్టర్ సింధూర చేతుల మీదుగా సీసీ రోడ్డు శంకుస్థాపన చేస్తారన్నారు. మంత్రి నారాయణ నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీ దిశగా పరుగులు పెట్టించేందుకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. అందులో భాగంగా ప్రధాన అంశంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నగరంలోని ఆ చివర నుండి ఈ చివర వరకు సీసీ రోడ్లు అలాగే శానిటేషన్ ప్రజలు ఎటువంటి చిన్న ఇబ్బందులు పడకుండా ఒక మంచి వాతావరణాన్ని తీసుకొచ్చే విధంగా నిత్యం కృషి చేస్తూనే ఉన్నారన్నారు. కార్యక్రమంలో 49వ డివిజన్ ఇంచార్జ్ ఖాదర్ భాషా, 47 డివిజన్ నాయకులు , ప్రధాన కార్యదర్శి కల్వకుంట భాస్కర్, ఫిరోజ్ షేక్, మహిళా టీం అలేఖ్య, రత్నమ్మ, జిల్లెల్ల లక్ష్మి , సుహాసిని, అద్దంకి చంద్రశేఖర్, సిద్ధ కళాచారి, కంచి కృష్ణ, మహాభాష, ప్రకాష్, గోస్వామి గిరి, పెంచలయ్య, లోకేష్, నరేంద్ర, చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.



# కలల రాజధాని ఇక సాక్షాత్కారమే

## హైదరాబాద్‌కు దీటుగా అమరావతిఅనంతపురము ఎమ్మెల్యే దగ్గుపాటి

## సీఎం చంద్రబాబు సంకల్పం.. ప్రధాని మోడీ సహకారం బలమైనవి

## రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

అనంతపురము, (చైతన్యరథం): ఏపీ ప్రజలు మరికొన్ని రోజుల్లో తెలుగు ప్రజల కలల రాజధాని అమరావతిని చూడబోతున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రాజధాని అమరావతి పనుల పునః ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రధాన మోడీ హాజరైన ఈ కార్యక్రమంలో సహచర ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూర దృష్టితో రాళ్లు, రప్పల్లో మహానగరాన్ని చూపించారన్నారు. సైబరాబాద్‌ను చంద్రబాబు ఎలా సృష్టించారో అమరావతిని కూడా అలాగే అభివృద్ధి చేస్తారని అన్నారు. 2019 ఎన్నికల్లో చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే ఖచ్చితంగా ఇప్పటికే అమరావతి నిర్మాణం పూర్తయ్యేదన్నారు. కానీ జగన్ రెడ్డి కక్ష సాధింపులకు అమరావతిని బలి చేశారన్నారు. ఇక్కడ రైతులు ఎంతో గొప్ప హృదయంతో భూములు ఇచ్చారని అలాంటి రైతులను కూడా జగన్ రెడ్డి తీవ్ర ఇబ్బందులకు గురిచేసారన్నారు. ఇప్పుడు మరోసారి చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక అమరావతిపై రాష్ట్ర ప్రజలకు ఆశలు చిగురించాయన్నారు. రాష్ట్రం ఆర్థికంగా లోటులో ఉన్నప్పటికీ మనకి బలమైన రాజధాని ఉండాలన్న గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నారన్నారు. దీనికి ప్రధాన మంత్రి మోడీ సహకారం కూడా ఉండటం శుభపరిణామన్నారు. ఏపీ చరిత్రలో ఇది ఎప్పటికీ నిలిచిపోయే కార్యక్రమం అని అందులో తాను పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.



















# పీవోకే స్వాధీనంతోనే పాక్ ఉగ్రవాద సమస్యకు పరిష్కారం

## భారత్‌పై పెరుగుతున్న వత్తిడి.. కాకరేపుతున్న అధికారుల చర్యలు



పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ల మధ్య ఉద్రిక్త వాతావరణం కలవరం రేపుతోంది. ఈ నేపథ్యంలో భారత్‌కు అనుకూలంగా బలమైన సూచనలు వస్తున్నాయి. కశ్మీర్ వివాదాన్ని పూర్తిగా రూపుమాపాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని అంతర్జాతీయ స్థాయిలో భారత్‌పై ఒక విధంగా వత్తిడి వస్తోంది. ఇలాంటి తరుణంలో ఆహారం నిల్వ చేసుకోవాలంటూ స్థానికులను పీఓకే యంత్రాంగం అప్రమత్తం చేయడం మరింత ఉత్కంటను పెంచుతోంది.

"రెండు నెలలకు సరిపడా ఆహారాన్ని నిల్వ చేసుకోవాలని వాస్తవాధీన రేఖకు సమీపంలో ఉన్న 13 నియోజకవర్గాల ప్రజలకు సూచనలు చేశాం" అని చౌద్రీ అన్వర్ ఉల్హాక్ స్థానిక అసెంబ్లీలో శుక్రవారం వెల్లడించారు. స్థానిక ప్రభుత్వం రూ.100 కోట్లతో ఎమర్జెన్సీ ఫండ్‌ను ఏర్పాటు చేసింది. ఆహారం, ఔషధాలు, ఇతర కనీస అవసరాల సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకునేందుకు ఈ మొత్తాన్ని కేటాయించినట్లు ఉల్హాక్ తెలిపారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలోనే దొంగదెబ్బతో పీఓకేను తన నియంత్రణలోకి తీసుకున్న పాకిస్థాన్ ఆ ప్రాంత అభివృద్ధిని గాలికొదిలేసింది. ఇండియాపై విద్రోహచర్యలకు పాల్పడేందుకు ఉపయోగపడే ప్రదేశంగానే పీఓకేను పాక్ చూస్తోంది. పీఓకే ప్రధానమంత్రి పీఠం అధిరోహించినవారు ఇస్లామాబాద్ సర్కారు చేతుల్లో కీలుబొమ్మగానే మిగిలిపోతున్నారు. ఫలితంగా స్థానికుల హక్కులకు రక్షణ కరవవుతోంది. దివాళా అంచున ఉన్న పాకిస్థాన్‌ను స్థానిక తిరుగుబాట్లు, వరుస ఉగ్రదాడులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అక్కడ భారత్ అనుకూలవాదం వినిపిస్తోంది.

కాగా, భారత సంతతికి చెందిన బ్రిటిష్ ఎంపీ లార్డ్ మేఘనాథ్ ఇటీవల మాట్లాడుతూ.. కశ్మీర్ వివాదాన్ని పూర్తిగా రూపుమాపాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్ను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని భారత ప్రభుత్వానికి సూచించారు. అదొక్కటే అన్ని సమస్యలకు పరిష్కారమన్నారు. ఉగ్రవాదులను శిక్షించడానికి, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే. భారత్ కఠినంగా జవాబివ్వాలని కోరారు. పహల్గాంలో పర్యాటకులపై జరిగిన దాడి చాలా క్రూరమైనదని ఆవేదన వ్యక్తంచేశారు. కశ్మీర్ వివాదంలో ఈ ఘటనే చివరిది కావాలని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

### అన్నదాత ఇచ్చిన సమాచారం.. ఆర్మీ సిబ్బంది అప్రమత్తం..

# మహారాష్ట్రలో తప్పిన భారీ పేలుడు ప్రమాదం!

453 కేజీల భారీ బాంబును ఆర్మీ సిబ్బంది నిర్వీర్యం చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. మహారాష్ట్రలోని వర్వాండి గ్రామంలోని తన భూమిలో భారీ పేలుడు పదార్థం ఉన్నట్లు రాజేంద్ర గే అనే రైతు మార్చి 28న స్థానిక రెవెన్యూ అధికారి జ్ఞాన్దేవ్ బెలేకరు సమాచారం ఇచ్చాడు. పొలంలో ఆరడుగుల భూమి లోపల ఏర్పాటుచేసుకున్న పైపులు పగిలిపోవడంతో వాటిని మరమ్మతు చేయడానికి భూమిని తవ్వగా.. బాంబు పిన్ కనిపించిందని అతడు పేర్కొన్నాడు. దీంతో అప్రమత్తమైన అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి వచ్చి వివిధ పరీక్షలు జరిపారు. భూమిలో భారీ పేలుడు పదార్థం ఉన్నట్లు గుర్తించారు. అది పేలే అవకాశం ఉన్నందున ప్రజలను ఆ ప్రాంతం నుంచి తరలించారు.

దీనిని వెలికితీయడానికి అనుమతి కోసం కేంద్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించారు. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చిన అనంతరం పుణెలోని 10మంది వైమానిక, ఆర్మీ దళ అధికారులు వర్వాండికి చేరుకున్నారు. నెల రోజుల పాటు శ్రమించి జేసీబీ సహాయంతో బాంబు చుట్టూ ఏడడుగుల గొయ్యి తవ్వి.. బాంబు స్క్వాడ్ బృందాల సహాయంతో తొలుత దానిని నిర్వీర్యం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. అది నాలుగున్నర అడుగుల పొడవు, నాలుగు అడుగుల వ్యాసం, 453 కిలోల బరువున్నట్లు తెలిపారు. అనంతరం దానిని ఓ ప్రత్యేక వాహనంలో అహల్యానగర్లోని కెకె రేంజు తరలించారు. భద్రతా కారణాల దృష్ట్యా ఈ విషయం బయటకు రాకుండా జాగ్రత్త పడినట్లు అధికారులు వెల్లడించారు.



బాంబును తరలించే సమయంలో ఆ మార్గంలో అరగంట పాటు వాహనాల రాకపోకలను నిలిపివేసినట్లు అధికారులు పేర్కొన్నారు. బాంబు పేలివుంటే కిలోమీటరు మేర ఉన్న ఇళ్ళు పూర్తిగా ధ్వంసమై ఉండేవని, భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించేదని అధికారులు పేర్కొన్నారు. భూమిలో భారీగా ప్రకంపనలు సంభవించేవని తెలిపారు. పెద్ద ప్రమాదాన్ని తప్పించినందుకు రైతును అభినందించారు. బాంబు అక్కడికి ఎలా వచ్చింది అనే విషయంపై దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# భారత్‌లో పాక్ యూట్యూబ్ ఛానల్‌కు చెక్

## జాతీయ భద్రతాపరమైన చర్యలు



పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాక్ సంబంధాల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఆ ఘటన తర్వాత భారత ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ యూట్యూబ్ ఛానల్ స్ట్రీమింగ్‌ను మనదేశంలో నిలిపివేసింది. జాతీయ భద్రతకు సంబంధించి భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ కంటెంట్ ప్రస్తుతం ఈ దేశంలో అందుబాటులో లేదని ఆ ఛానల్ క్లిక్ చేసిన వారికి ఒక సందేశం దర్శనమిస్తోంది. ఈ ఉద్రిక్తతలు భగ్గుమంటోన్నవేళ, పాకిస్థాన్ కేంద్రంగా నిర్వహిస్తున్న పలు యూట్యూబ్ ఛానళ్ల ప్రసారాలు, సామాజిక మాధ్యమ ఖాతాలను భారత్‌లో నిలిపివేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. పాక్ న్యూస్, ఎంటర్టైన్‌మెంట్ మీడియాకు చెందిన పలు ఛానళ్లపై వేటు పడింది. పాక్ మాజీ ఆటగాళ్లు షోయబ్ అక్తర్, బాసిత్ అలీ, షాహిద్ అఫ్రిది ఛానళ్లు కూడా అందులో ఉన్నాయి. ఆ దేశ రక్షణమంత్రి ఎక్స్ ఖాతాను కూడా బ్లాక్ చేసింది. పాకిస్థాన్ క్రికెటర్స్ బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్, షహీన్ అఫ్రిదీ ఇన్‌స్టా ఖాతాలు తాజాగా సస్పెండ్ అయ్యాయి. పాకిస్థాన్ జావెలియన్ త్రోయర్, ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత అర్షద్ నదీమ్ ఇన్‌స్టా గ్రామ్ ఖాతాను ఇప్పటికే బ్లాక్ చేసిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రవాద దాడి తర్వాత చట్టపరమైన చర్యల్లో భాగంగా భారత్‌లో అతని ఖాతాను నిలిపివేశారు. "భారత్‌లో నదీమ్ ఖాతా అందుబాటులో లేదు. ఖాతాలోని సమాచారాన్ని నియంత్రించాలన్న చట్టపరమైన అభ్యర్ధనను పాటిస్తున్నాం" అని భారత్‌లో నదీమ్ ఇన్‌స్టా ఖాతా తెరిచిన వారికి ఈ సందేశం కనిపిస్తోంది.

## పాక్‌కు వెళ్లలేక.. ఉండడానికి వీలుగాక

### వీసా గడువు ముగిసిన పాకిస్థానీయులకు తాత్కాలిక ఊరటనిచ్చిన సుప్రీం కోర్టు



భారత్ నుంచి పాకిస్థాన్‌కు తిరిగి వెళ్లిపోవాల్సిన పరిస్థితిలో ఉన్న ఓ కుటుంబానికి శుక్రవారం సుప్రీంకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా పాక్ జాతీయుల వీసాలు రద్దయ్యాయి. దీంతో కశ్మీర్‌లోని శ్రీనగర్‌కు చెందిన ఆరుగురు సభ్యులున్న అహ్మద్ తారిక్ భట్ కుటుంబం కూడా తిరిగి వెళ్లిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. వీసా గడువు ముగిసినా వీరు ఇంకా భారత్‌లోనే ఉన్నట్లు తేలింది. ఆ కుటుంబం కశ్మీర్‌లో ఉండగా కుమారుడు బెంగళూరులో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆ కుటుంబం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై వాదనలను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్కెసింగ్ ధర్మాసనం విన్నది. తాము భారత జాతీయులమే అయినా మమ్మల్ని అరెస్టు చేశారని వారు వాదనలు వినిపించారు. తమ వద్ద ప్రభుత్వ గుర్తింపు కార్డులు, ఆధార్, పాన్, ఓటర్ ఐడీ అన్నీ ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కుటుంబంలో ఒకరు పాకిస్థాన్లో జన్మించినా, ఆ తర్వాత భారత్‌కు వలసవచ్చి ఆ దేశ పాస్‌పోర్టు సరెండర్ చేశారని పిటిషనర్ న్యాయవాది నందకిషోర్ కోర్టుకు వెల్లడించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ "ఈ అంశంలో తనిఖీ చేసుకోవాల్సిన అంశాలున్నాయి. ఈ పిటిషన్ దాఖలు చేయడంలోనే లోపాలున్నాయి. దీని మెరిట్‌పై ఎటువంటి అభిప్రాయం వ్యక్తం చేయకుండా పిటిషన్‌ను కొట్టేస్తున్నాం. కానీ, అధికారులకు ఓ సూచన చేస్తున్నాం. ఏ నిర్ణయం తీసుకునే ముందైనా.. వారు చూపుతున్న పత్రాలను, మీ ముందుకు తీసుకొచ్చే అంశాలను తనిఖీ చేయండి. ఈ కేసులో ఉన్న విచిత్రమైన పరిస్థితుల దృష్ట్యా సరైన నిర్ణయం తీసుకొనేవరకు ఎటువంటి చర్యలు తీసుకోవద్దు. అధికారుల చర్యలతో సంతృప్తి లేకపోతే పిటిషనర్లు జమ్మూకశ్మీర్ హైకోర్టును ఆశ్రయించవచ్చు. ఈ కేసులోని విచిత్ర పరిస్థితుల దృష్ట్యా అధికారులు ఈ రూలింగ్‌ను కారణంగా తీసుకోవద్దు" అని ధర్మాసనం పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి అసలైన వాస్తవాలను నిర్ధరించే అధికారం హైకోర్టుకు ఉందని బెంచ్ వెల్లడించింది. ఇక కేంద్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ పిటిషనర్లు తగిన అధికార యంత్రాంగం వద్దకు వెళ్లడం సరైన చర్యగా అభివర్ణించారు.

### పహల్గాం ఉద్రిక్తతల నేపథ్యంలో

## పాక్ సైబర్ హ్యాకర్లపై భారత్ చర్యలు కట్టుదిట్టం

పహల్గాం ఉగ్రదాడితో భారత్, పాకిస్థాన్ల మధ్య ఉద్రిక్తతలు చెలరేగుతున్నాయి. ఈ సమయంలో పాక్ హ్యాకర్లతో ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాలు: హెచ్చరించిన విషయం తెలిసిందే. తాజాగా జమ్ము మున్సిపల్ కార్పొరేషన్‌పై సైబర్ దాడి జరిగిందని కీలకమైన డేటాను హ్యాకర్లు దొంగిలించారని అధికారులు వెల్లడించారు. ఈ దాడి జరగడంతో ప్రభుత్వ డేటాకు సంబంధించిన అనేక సర్టిఫికెట్లు పోయినట్లు తెలిపారు. వైబ్ సైట్‌ను పునరుద్ధరించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పహల్గాం దాడి జరిగిన కొద్ది గంటల్లోనే పాక్ కోసం పనిచేసే హ్యాకర్లు ఆర్మీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌ను లక్ష్యంగా చేసుకున్న విషయం తెలిసిందే. ఇదే విధంగా గురువారం తెల్లవారుజామున పాకిస్థాన్‌కు చెందిన 'సైబర్ గ్రూప్' హ్యాకింగ్ సంస్థ భారత్లో పది లక్షల సైబర్ దాడులకు పాల్పడినట్లు మహారాష్ట్ర సైబర్ విభాగం వెల్లడించింది. మరికొన్ని ప్రభుత్వ వెబ్సైట్లను హ్యాక్ చేయడానికి ప్రయత్నించగా సైబర్ భద్రతా సంస్థలు వాటిని తిప్పికొట్టినట్లు పేర్కొంది. ఈ దాడులతో భారత ప్రభుత్వం సైబర్ సెక్యూరిటీ అలర్ట్ జారీ చేసింది. ప్రభుత్వంలోని అన్ని మంత్రిత్వ శాఖలు, ఏజెన్సీలు తమ సైబర్ సెక్యూరిటీని మరింత కట్టుదిట్టం చేసుకోవాలని అధికారులకు సూచించింది. దీనిపై ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ఒక అంతర్గత నివేదికను రూపొందించిందని పాక్ పన్నుతున్న ఈ వ్యూహంలో భాగంగా దేశంలోని ముఖ్యమైన మౌలిక సదుపాయాల వ్యవస్థలపై సైబర్ దాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. సింధూ జలాలను ఆపివేయడం, పాక్ పౌరులను తిరిగి పంపేయడం వంటి కీలక దౌత్య నిర్ణయాలు తీసుకుంది. దీంతో దాయాది దేశం భారత్ను నేరుగా ఎదుర్కోలేక ఇటువంటి చర్యలకు పాల్పడుతోంది.

నిజాయితీ ప్రాతిపదిక

# అమెరికాతో చర్చలపై డ్రాగన్ వ్యాఖ్య

## చర్చలపై నిర్ణయానికి రాలేదని స్పష్టం



అమెరికా, చైనాల మధ్య పరస్పర సుంకాల నేపథ్యంలో వాణిజ్య యుద్ధం నెలకొన్న విషయం తెలిసిందే. టారిఫ్‌పై విస్తృతస్థాయిలో చర్చలు జరిపేందుకు అమెరికా అధికారుల బృందం చైనా అధికారులను సంప్రదించింది. తాజాగా ఈ విషయంపై బీజింగ్ స్పందిస్తూ.. వాషింగ్టన్ ఇటీవల తీసుకున్న వాణిజ్య విధాన నిర్ణయాలు, సుంకాల తగ్గింపు విషయంపై అగ్రరాజ్యంతో చర్చలు జరపాలా..? వద్దా..? అని యోచిస్తున్నట్టు వెల్లడించింది. "టారిఫ్ సమస్యలపై బీజింగ్‌తో చర్చలు జరపాలనే ఆశను వ్యక్తంచేస్తూ అమెరికా సంబంధిత వర్గాల ద్వారా అనేకసార్లు సందేశాలను పంపింది. దీంతో చర్చల విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకోవాలనే విషయాన్ని అధికారులతో సంప్రదించి ఓ అంచనాకు వస్తాము" అని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది.

అయితే తమపై టారిఫ్ విధిస్తూ.. వాణిజ్య యుద్ధాన్ని అమెరికా ఏకపక్షంగా ప్రారంభించిందని వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రతినిధి అన్నారు. ఇప్పుడు ఆ దేశం తమతో చర్చలు జరపాలంటే తమతో నిజాయతీగా ఉండాలని తెలిపారు. బీజింగ్ వ్యవహరిస్తున్న తప్పుడు పద్ధతులను సరిదిద్దుకొని.. తమపై విధించిన ఏకపక్ష సుంకాలను ఎత్తివేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అప్పుడే అమెరికాతో బీజింగ్ సానుకూల చర్యలు చేపడుతుందని తెలిపారు.

మరోవైపు చైనానే టారిఫ్‌పై చర్చల కోసం తీవ్రస్థాయిలో యత్నిస్తోందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే చెబుతున్నారు. బుధవారం కూడా ఆయన మాట్లాడుతూ డీల్ కుదుర్చుకోవడానికి బలమైన అవకాశాలున్నాయని చెప్పారు. "చర్చల్లో మా నిబంధనలకు లోబడే ఒప్పందం చేసుకోనున్నాం. అదే మంచిది" అని ఆయన న్యూస్‌నేషన్ టౌన్ హాల్ కార్యక్రమంలో వెల్లడించారు. దాదాపు వారంక్రితం ట్రంప్ ఇటువంటి ప్రకటనే చేయగా.. చైనా బహిరంగానే ఖండించింది. నాడు బీజింగ్ ప్రతినిధి గువో జియాకున్ మాట్లాడుతూ "ఇరుదేశాల మధ్య సంప్రదింపులు ఏమీ జరగడం లేదు. వాణిజ్య ఒప్పందం కుదరలేదు" అని చెప్పారు. అయితే ఈ అంశంపై భవిష్యత్తులో చర్చలకు సిద్ధమేనని చెప్పడం విశేషం. అయితే తాము చేసిన కొత్త వాణిజ్య ఒప్పందాల గురించి తమతో చర్చించడానికి 75కంటే ఎక్కువ దేశాలు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయని వైట్ హౌస్ పేర్కొంది. అధికారంలోకి వచ్చినప్పటినుంచి చైనాపై టారిఫ్‌ల కొరడా విసురుతున్న ట్రంప్.. బీజింగ్‌నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై సుంకాన్ని 145 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతిగా చైనా కూడా అగ్రరాజ్య ఉత్పత్తులపై 125 శాతం టారిఫ్‌లు ప్రకటించింది. దీంతో ఇరుదేశాల మధ్య వాణిజ్య విభేదాలు భగ్గుమన్నాయి.

డోజ్ బౌద్ధంలాటిది..

## నేను లేకున్నా అది ఉంటుంది!

-తనదైన శైలిలో వ్యాఖ్యానించిన మస్క్



అమెరికా ఫెడరల్ ప్రభుత్వంలో సంస్కరణలు చేపట్టేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏర్పాటు చేసిన 'డోజ్'నుంచి ఎలాన్ మస్క్ మే చివరిలో వైదొలగనున్న సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా ప్రపంచ కుబేరుడు స్పందించారు. డోజ్‌ను బౌద్ధమతంతో పోల్చిన ఆయన.. తానులేకున్నా అది కొనసాగుతుందన్నారు. ట్రంప్ 100 రోజుల పాలన పూర్తయిన నేపథ్యంలో వైట్ హౌస్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మస్క్ లేకుండా డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ కొనసాగుతుందా? అన్న ప్రశ్నకు మస్క్ తనదైన శైలిలో బదులిచ్చారు. "డోజ్ అనేది బౌద్ధమతం లాంటిది. ఇదో జీవన విధానం. బుద్ధుడు లేకుండా బౌద్ధమతం కొనసాగుతున్నట్లుగానే.. తాను లేకున్నా అది కొనసాగుతుంది" అని ఎలాన్ పేర్కొన్నారు. తదుపరి దానికి ఎవరు నేతృత్వం వహిస్తారు? అని విలేకరులు అడగ్గా... "అది ముందుకు సాగడానికి నిర్దిష్టమైన వ్యక్తి అవసరం లేదు. బుద్ధుడి తర్వాత బౌద్ధమతం పటిష్టంగా మారలేదా?" అని ప్రశ్నించారు. తాను లేకున్నా, ఫెడరల్ ఖర్చులు తగ్గించేందుకు డోజ్ కృషి చేస్తుందన్నారు. తొలగింపు చర్యల్లో భాగంగా ఫెడరల్ ప్రభుత్వంలో కొందరు కీలక ఉద్యోగులు వెళ్లిపోయిన విషయాన్ని ఆయన అంగీకరించారు. జులై 2026 నాటికి ప్రభుత్వ వ్యయంలో ఒక ట్రిలియన్ డాలర్ల ఖర్చులను తగ్గించే లక్ష్యాన్ని డోజ్ నిర్దేశించుకుందని మస్క్ చెప్పారు. ఇప్పటివరకూ 160 బిలియన్ డాలర్ల లక్ష్యాన్ని సాధించామన్నారు. డోజ్ ప్రాభవం కోల్పోతుందా? అనే ప్రశ్నకు బదులిస్తూ.. అలా ఏమీ లేదని, దాని కార్యకలాపాలు మరింత ఊపందుకుంటాయని భావిస్తున్నానన్నారు.

## బైడెనే అందుకు కారకుడు

చైనా అధీనంలోని బగ్రామ్ ఎయిర్ బేస్‌పై ట్రంప్ వ్యాఖ్య



చైనా అణు క్షిపణులు తయారు చేసే ప్రదేశానికి సమీపంలో ఉన్న అత్యంత వ్యూహాత్మకమైన బగ్రామ్ ఎయిర్ బేస్‌ను బైడెన్ వదిలేశారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మండిపడ్డారు. ఆయన గురువారం నేషనల్ డే సందర్భంగా శ్వేతసౌధంలో ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. జో బైడెన్ కారణంగానే పుతిన్‌కు ధైర్యం వచ్చిందనే అర్థంలో ఆయన మాట్లాడారు. "మేము ప్రపంచంలోనే అతిపెద్ద ఎయిర్ బేస్‌లో ఒకటైన బగ్రామ్‌ను మావద్దే ఉంచుకోవాలనుకున్నాం. చైనా అణు క్షిపణులు తయారు చేసే ప్రదేశంనుంచి అది కేవలం గంటదూరంలో ఉంటుంది. మనం బగ్రామ్‌ను వదులుకొని ఉండాల్సింది కాదు. కానీ, అలా జరగలేదు. ఇప్పుడు చైనా ఆ ఎయిర్‌బేస్‌ను ఆక్రమించింది. చాలా విచారకరం. దానిలో ప్రపంచంలోనే అత్యంత బలమైన, పొడవైన రన్‌వే ఉంది. అఫ్గానిస్థాన్‌లో బైడెన్ పనితీరు అత్యంత భయంకరంగా ఉంది. అదే పుతిన్‌కు ధైర్యం ఇచ్చి ఉంటుంది. అక్కడ జరిగిన పేలుడులో మనం 13మంది సైనికులను పోగొట్టుకొన్నాం. 42మంది తీవ్రంగా గాయపడ్డారు. చాలా మందికి కాళ్లు, చేతులు, ముఖం దెబ్బతిన్నాయి. అలా ఎప్పటికీ జరిగి ఉండాల్సింది కాదు. ఆ ఎయిర్ బేస్‌నుంచి ఉపసంహరించుకోవడం అత్యంత పేలవమైన పనుల్లో ఒకటి. అమెరికా చరిత్రలోనే అత్యంత అవమానకరమైన సంఘటన అది. మనం దానిలో కొనసాగితే బాగుండేది.. కానీ, ఎవరూ ఊహించని విధంగా పారిపోయాం" అని ట్రంప్ పేర్కొన్నారు.

# అమెరికా మద్దతు భారత్‌కే

## ఉగ్రవాదంపై ఆ దేశానికి సంపూర్ణ మద్దతు - విదేశాంగశాఖ ప్రతినిధి టామీ బ్రూస్ వెల్లడి



అమెరికానుంచి పాకిస్థాన్‌కు మరోసారి చేదు ప్రకటన వెలువడింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తాము భారత్ పక్షాన నిలబడతామని అగ్రరాజ్యం పేర్కొంది. ప్రధాని నరేంద్రమోదీకి సంపూర్ణ మద్దతు ఇస్తామని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి టామీ బ్రూస్ వెల్లడించారు. ఆమె రోజువారీ ప్రెస్ బ్రీఫింగ్స్‌లో భాగంగా గురువారం ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్-పాక్‌లు బాధ్యతయుతంగా సుదీర్ఘ శాంతి కోసం అవసరమైన పరిష్కారంపై పనిచేయాలని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో వ్యాఖ్యలను ఆమె పునరుద్ఘాటించారు. భారత్-పాక్ ఉద్రిక్తతలను అమెరికా చాలా జాగ్రత్తగా గమనిస్తోందని పేర్కొన్నారు. "అధ్యక్షుడు ట్రంప్ గతవారం ప్రధాని మోదీతో మాట్లాడుతూ తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ట్రెర్రరిజానికి వ్యతిరేకంగా భారత్ పక్షాన నిలుస్తామని పేర్కొన్నారు. ఇక మా విదేశాంగ మంత్రి ఇరుదేశాలు చర్చలకు వెళ్లేలా ప్రోత్సహిస్తున్నారు. అదే దక్షిణాసియాలో శాంతి నెలకొల్పుతుందని పేర్కొన్నారు. మేము ఇరుదేశాల ప్రభుత్వాలతో టచ్‌లో ఉన్నాం" అని బ్రూస్ వెల్లడించారు. ఇటీవల అమెరికా విదేశాంగ మంత్రి రూబియో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో మాట్లాడుతూ. పహల్గాం ఉగ్రదాడిని ఖండించాలని సూచించారు. అదే సమయంలో పాక్ అధికారులు దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని కోరారు. ఇరుదేశాలు ప్రత్యక్ష సంబంధాలను పునరుద్ధరించుకోవాలని తెలిపారు. తాజాగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ఉగ్రవాదం విషయంలో భారత్ పక్షానే స్పందించారు.. "పర్యాటకులపై ఉగ్రదాడి ఘటన దిగ్భ్రాంతికరం. దీనికి భారత్ ప్రతిస్పందించడం సరైనదే. అయితే, అది విస్తృత ప్రాంతీయ సంఘర్షణలకు దారితీయనివిధంగా ఉంటుందని మేం విశ్వసిస్తున్నాం. పాకిస్థాన్ కూడా ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆశిస్తున్నాం. కొన్నిసార్లు పాక్ భూభాగం నుంచి కార్యకలాపాలు సాగిస్తున్న ఉగ్రవాదులను వేటాడటంలో భారత్ చేస్తున్న ప్రయత్నాలకు వారు సహకరించాలి" అని జేడీ వాన్స్ ఓ పాడ్కాస్ట్ ఇంటర్వ్యూలో వెల్లడించారు. పహల్గాం దాడి జరిగే సమయానికి వాన్స్ సతీసమేతంగా భారత్ పర్యటనలో ఉన్నారు.

# పాక్‌పై భారత్.. ఫైనాన్షియల్ స్ట్రైక్స్!

## ఐఎంఎఫ్ రుణం అందకుంటా ఇరుకున పెట్టే యోచన



పహల్గాం ఉగ్రదాడితో భారత్- పాకిస్థాన్ మధ్య సంబంధాలు భగ్గుమంటున్నాయి. సీమాంతర ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న దాయాది ఆర్థిక మూలాలను దెబ్బతీయడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం యోచన చేస్తోంది. ఆమేరకు రెండు ఫైనాన్షియల్ స్ట్రైక్స్‌కు ప్రణాళికలు రచిస్తోంది. వాటిలో భాగంగా ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ గ్రేలిస్టులోకి పాకిస్థాన్‌ను తీసుకువచ్చేలా ప్రయత్నించే అవకాశాలు ఉన్నాయి. ఐఎంఎఫ్ నుంచి పాకిస్థాన్‌కు అందే 7 బిలియన్ డాలర్ల సాయంపై ఆందోళనలు వ్యక్తంచేయనుంది. ఇవే జరిగితే ఇప్పటికే ఆర్థికంగా చతికిలపడిన పాకు శరాఘాతమే.

అక్రమ మార్గాల్లో వచ్చే నగదు చీకటి కార్యకలాపాలకు, ఉగ్రవాదానికి ఊతమిస్తాయి. చాలా వెనకబడిన దేశాలు, అవినీతి పెరిగిపోయిన దేశాల్లో బ్యాంకింగ్, ఆర్థిక వ్యవస్థలు వీటికి ఊతమిచ్చేవిధంగా ఉంటాయి. ఇటువంటి పనులను నిరోధించడానికి ఆర్థిక చర్యల కార్యదళాన్ని ఏర్పాటు చేశారు. పారిస్ కేంద్రంగా జీ-7 దేశాలు, ఐరోపా కమిషన్ కలిసి 1989లో దీనిని ప్రారంభించాయి. ప్రపంచవ్యాప్తంగా ఉగ్ర కార్యకలాపాలకు నిధులు వెళ్లకుండా ఇవి కొన్ని నిబంధనలు ప్రవేశపెట్టాయి.. జీ7 దేశాలు సంపన్నమైనవి కావడంతో ప్రపంచంలోని మిగిలిన దేశాలు ఈ నిబంధనలు అనుసరించాల్సిన పరిస్థితి నెలకొంది. వీటి అమలు, నిర్వహణ లోపాలకు ఆయా దేశాలు బాధ్యత స్వీకరించేలా చేయడం ఆర్థిక చర్యల కార్యదళం (ఎఫ్ఏటీఎఫ్) విధి. ఇక, ఎఫ్ఏటీఎఫ్ అనుమానాస్పద దేశాల జాబితా (గ్రేలిస్టు) లో ఉండటం ఇస్లామాబాద్‌కు కొత్తేమీ కాదు. నిషేధిత జాబితా (బ్లాక్ లిస్ట్)లో ప్రవేశిస్తే పాకిస్థాన్‌కు విదేశీ పెట్టుబడులు రావడం గగనంగా మారుతుంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎమ్ఎఫ్) సంస్థ నుంచి వచ్చే రుణాలూ కష్టతరం కానున్నాయి.

ప్రస్తుతం పాకిస్థాన్ ఆర్థికంగా దివాలా తీసి ఐఎంఎఫ్ రుణం కోసం దేహీ అంటోంది. నిత్యావసరాలతో పాటు అన్ని వస్తువుల ధరలు పెరిగి పాక్ ప్రజలు సతమతమవుతున్నారు. ఆర్థిక అస్థిరతకు తోడు రాజకీయంగా కూడా కల్లోల పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాలకు పాకిస్థాన్ నిధులు దుర్వినియోగం చేస్తోందని ఆరోపిస్తూ.. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ప్రకటించిన ఏడు బిలియన్ డాలర్ల సహాయ ప్యాకేజీపై భారతదేశం ఆందోళనలను లేవనెత్తుతుందని భావిస్తున్నారు. మూడేళ్ల కాలానికి ప్యాకేజీ కోసం గత ఏడాది జులైలో ఐఎంఎఫ్-పాక్ మధ్య ఒప్పందం ఖరారైంది.

పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి వెనక "ది రెసిస్టెన్స్ ఫ్రంట్' హస్తం ఉన్నట్లు భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఇది పాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ. ఈ ఘటన తర్వాత పాక్ నడ్డివిరిచేలా భారత ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వాటిలో సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కూడా ఒకటి.

## గిల్, బట్లర్ విధ్వంసం..

# ఎస్‌ఆర్‌హెచ్‌పై గుజరాత్ టైటాన్స్ విజయం

ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు మరో ఓటమి ఎదురైంది. గుజరాత్ టైటాన్స్‌తో తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన సన్‌రైజర్స్ హైదరాబాద్ 38 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ప్రసిధ్ కృష్ణ(2/19) సంచలన బౌలింగ్‌తో సన్‌రైజర్స్ పతనాన్ని శాసించాడు. ఈ పరాజయంతో ప్లే ఆఫ్స్ రేసు నుంచి సన్‌రైజర్స్ హైదరాబాద్ తప్పుకుంది. అద్భుతం జరిగితే తప్పా ఆ జట్టు టోర్నీలో ముందడుగు వేయలేదు. మరోవైపు ఏడో విజయంతో గుజరాత్ టైటాన్స్ పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానంలో నిలిచింది.

**గిల్, బట్లర్ విధ్వంసం..**

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 224 పరుగుల భారీ స్కోర్ చేసింది. శుభ్‌మన్ గిల్(38 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 76), జోస్ బట్లర్(37 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 64) హాఫ్ సెంచరీలతో రాణించగా.. సాయి సుదర్శన్(23 బంతుల్లో 9 ఫోర్లతో 48) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లలో జయదేవ్ ఉనాద్కత్(3/35) మూడు వికెట్లు తీయగా.. ప్యాట్ కమిన్స్, జీషన్ అన్సారీ తలో వికెట్ తీసారు.


అనంతరం సన్‌రైజర్స్ హైదరాబాద్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 186 పరుగులే చేసి ఓటమిపాలైంది. అభిషేక్ శర్మ(41 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్స్‌లతో 74) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ, మహమ్మద్ సిరాజ్(2/33) రెండేసి వికెట్లు తీయగా.. ఇషాంత్ శర్మ, గెరాల్డ్ కోయిట్జీ తలో వికెట్ పడగొట్టారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ చెత్త ఫీల్డింగ్‌తో మూల్యం చెల్లించుకుంటే.. గుజరాత్ టైటాన్స్ మాత్రం స్టన్నింగ్ ఫీల్డింగ్‌తో విజయాన్నందుకుంది.

**చెలరేగిన అభిషేక్ శర్మ..**

225 పరుగుల భారీ లక్ష్య చేధనకు దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ ఇన్నింగ్స్‌ను దూకుడుగానే ప్రారంభించింది. మహమ్మద్ సిరాజ్ వేసిన తొలి ఓవర్ రెండో బంతినే అభిషేక్ శర్మ సిక్సర్‌గా మలిచాడు. తర్వాతి ఓవర్లలోనూ అభిషేక్ శర్మ సిక్స్‌లు కొట్టాడు. మరోవైపు ట్రావిస్ హెడ్ సైతం బౌండరీలు బాదడంతో సన్‌రైజర్స్ వేగంగా పరుగులు చేసింది. కానీ ప్రసిధ్ కృష్ణ వేసిన ఐదో ఓవర్‌లో రషీద్ ఖాన్ స్టన్నింగ్ క్యాచ్‌తో ట్రావిస్ హెడ్ వెనుదిరిగాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 49 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి ఇషాన్ కిషన్ రాగా.. సన్‌రైజర్స్ పరుగుల వేగం తగ్గింది. దాంతో పవర్ ప్లేలో సన్‌రైజర్స్ వికెట్ నష్టానికి 57 పరుగులే చేసింది.

మలుపు తిప్పిన ప్రసిధ్ కృష్ణ..

పరుగులు చేసేందుకు ఇబ్బంది పడిన ఇషాన్ కిషన్(13)ను గెరాల్డ్ కోయిట్జీ పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి వచ్చిన క్లాసెన్ భారీ సిక్సర్ బాదడంతో 10.5 ఓవర్లలో సన్‌రైజర్స్ 100 పరుగుల మార్క్ అందుకుంది. కోయిట్జీ వేసిన 12వ ఓవర్‌లో భారీ సిక్సర్ కొట్టిన అభిషేక్ శర్మ 28 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అనంతరం మరింత దూకుడుగా ఆడిన అతను వేగంగా పరుగులు రాబట్టాడు. అయితే ప్రసిధ్ కృష్ణ కట్టడిగా బౌలింగ్ చేసి సన్‌రైజర్స్ బ్యాటర్లపై ఒత్తిడి పెంచాడు. ఛేదించాల్సిన రన్ రేట్ పెరుగుతుండటంతో భారీ



షాట్ ఆడే ప్రయత్నం చేసిన అభిషేక్ శర్మ.. ఇషాంత్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు.

ఆ మరుసటి ఓవర్‌లోనే క్లాసెన్‌ను ప్రసిధ్ కృష్ణ ఔట్ చేయడంతో సన్‌రైజర్స్ ఓటమి ఖాయమైంది. సిరాజ్ వరుస బంతుల్లో అనికేత్ వర్మ(3), కామిందు మెండీస్(0)లను పెవిలియన్ చేర్చి గుజరాత్ విజయాన్ని సులువు చేశాడు. చివర్లో నితీష్ కుమార్ రెడ్డి రెండు భారీ సిక్స్‌లతో అలరించాడు. స్లో ఓవర్ రేట్ కారణంగా..చివరి రెండు ఓవర్లలో గుజరాత్ టైటాన్స్ సర్కిల్ బయట నలుగురు ఫీల్డర్లతోనే ఆడింది. ఆఖరి ఓవర్‌లో రెండు బంతులేసిన తర్వాత ఇషాంత్ శర్మ గాయపడటంతో.. ఆ ఓవర్‌ను సాయి కిషోర్ పూర్తి చేశాడు. సాయి కిషోర్ కట్టడిగా వేయడంతో మెరుపులు లేకుండా సన్‌రైజర్స్ ఇన్నింగ్స్ ముగిసింది.

కొంపముంచిన షమీ..

అంతకుముందు గుజరాత్ టైటాన్స్ బ్యాటర్ల ధాటికి సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లు ధారళంగా పరుగులు సమర్పించుకున్నారు. అహ్మదాబాద్ వికెట్‌పై కీలకం అవుతాడని భావించిన మహమ్మద్ షమీ.. 3 ఓవర్లలో 48 పరుగులిచ్చుకొని ఒక్క వికెట్ తీయలేదు. షమీ వైఫల్యం సన్‌రైజర్స్ హైదరాబాద్ కొంపముంచింది. తొలి ఓవర్‌లో 11 పరుగులిచ్చిన షమీ.. మూడో ఓవర్‌లో 5 బౌండరీలతో 20 పరుగులు సమర్పించుకున్నాడు. 10వ ఓవర్‌లో మరోసారి బౌలింగ్‌కు వచ్చిన షమీ 17 పరుగులిచ్చాడు. దాంతో అతన్ని ప్యాట్ కమిన్స్.. బయటకు పంపించాడు. అతని స్థానంలో ఇంపాక్ట్ ప్లేయర్‌గా ట్రావిస్ హెడ్‌ను ఫీల్డింగ్‌కు తీసుకొచ్చాడు. మరో ఓవర్ వేసే అవకాశం ఉన్నా.. షమీకి బంతినిచ్చే సాహసం కమిన్స్ చేయలేదు.



**చెలరేగిన గుజరాత్ త్రయం..**

షమీ చెత్త బౌలింగ్‌తో చెలరేగిన గుజరాత్ ఓపెనర్లు పవర్ ప్లేలోనే 82 పరుగులు చేశారు. తొలి వికెట్‌కు 149 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. సాయి సుదర్శన్‌ను జీషన్ అన్సారీ ఔట్ చేసినా.. బట్లర్ సాయంతో శుభ్‌మన్ గిల్ 25 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.

23 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద బట్లర్ ఇచ్చిన క్యాచ్‌ను ప్యాట్ కమిన్స్ నేలపాలు చేశాడు. ఈ అవకాశంతో అతను చెలరేగాడు. వివాదాస్పద రీతిలో శుభ్‌మన్ గిల్ రనౌటవ్వగా.. సుందర్‌తో కలిసి బట్లర్ దూకుడుగా ఆడాడు. 31 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. వేగంగా పరుగులు చేసే క్రమంలో బట్లర్, వాషింగ్టన్ సుందర్(21), రాహుల్ తెవాటియా(6), రషీద్ ఖాన్(0) ఔటయ్యారు. దాంతో గుజరాత్ టైటాన్స్ 10 పరుగులు తక్కువగానే చేసింది.

**ప్లే ఆఫ్స్ రేసు నుంచి ఔట్..**

ఈ పరాజయంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్ రేసు నుంచి దాదాపు తప్పుకుంది. చివరి నాలుగు మ్యాచ్‌లకు నాలుగు గెలిచినా ఆరెంజ్ ఆర్మీ టోర్నీలో ముందడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. ఒకవేళ నాలుగు నాలుగు గెలిస్తే సన్‌రైజర్స్ ఖాతాలో 14 పాయింట్స్ చేరుతాయి. అప్పుడు ఇతర జట్ల ఫలితాలు, నెట్‌రన్‌రేట్‌పై ప్లే ఆఫ్స్ అవకాశాలు ఆధారపడి ఉంటాయి. సన్‌రైజర్స్ నెట్ రన్‌రేట్ కూడా తక్కువగానే ఉంది. అద్భుతం జరిగితే తప్పా ఆరెంజ్ ఆర్మీ ప్లే ఆఫ్స్ చేరలేదు. మరో మ్యాచ్ ఓడితే మాత్రం అధికారికంగా ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకుంటుంది.



## బంగ్లాదేశ్‌తో వన్డే సిరీస్ ఆడే భారత జట్టు ఇదే!

ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో భారత ఆటగాళ్లంతా బిజీగా ఉన్నారు. మే 25న జరిగే ఫైనల్ మ్యాచ్‌తో ఈ క్యాష్ రిచ్ లీగ్‌కు తెరపడనుంది. ఐపీఎల్ ముగిసిన వెంటనే భారత్.. ఐదు టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఆగస్ట్ 4 వరకు అక్కడే ఉండనుంది. ఈ సుదీర్ఘ పర్యటన అనంతరం భారత్.. బంగ్లాదేశ్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. బంగ్లాదేశ్ వేదికగా ఆగస్ట్ 17న ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్ ఆడే ఆటగాళ్లకు ఈ వన్డే సిరీస్ నుంచి విశ్రాంతి కల్పించనున్నారు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజయానంతరం భారత్ ఆడే వన్డే ఫార్మాట్ సిరీస్ ఇదే కావడం గమనార్హం.

**టార్గెట్ వన్డే ప్రపంచకప్..**

అంతేకాకుండా వన్డే ప్రపంచకప్ 2027 కోసం టీమిండియా సన్నాహకాలు ప్రారంభించనుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో పాటు సీనియర్ ఆటగాళ్లను ఈ ఫార్మాట్‌కు దూరంగా పెట్టే అవకాశాలు ఉన్నాయి. ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్ అనంతరం ఈ ఇద్దరి ఆటగాళ్ల భవితవ్యంపై క్లారిటీ రానుంది. ఇప్పటికే ఈ ఇద్దరూ అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికి వన్డే, టెస్ట్‌లు మాత్రమే ఆడుతున్నారు. బంగ్లాదేశ్‌తో వన్డే సిరీస్‌కు శ్రేయస్ అయ్యర్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తీలు ఎంపికయ్యే ఛాన్స్ ఉంది.

**సంజూకు ఛాన్స్..?**

యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్‌లకు బంగ్లాదేశ్ పర్యటన నుంచి విశ్రాంతినిచ్చే అవకాశం ఉంది. ఒకవేళ అయ్యర్ కూడా ఇంగ్లండ్ పర్యటనకు వెళ్తే అతను కూడా దూరమవుతాడు. ఫిట్‌నెస్ సాధిస్తే సంజూ శాంసన్, రుతురాజ్ గైక్వాడ్ వన్డే జట్టులో చోటు దక్కించుకుంటారు. ఇషాన్ కిషన్, సాయి సుదర్శన్‌లను కూడా సెలెక్టర్లు పరిగణలోకి తీసుకునే ఛాన్స్ ఉంది. సూర్యకుమార్ యాదవ్ కూడా తిరిగి వన్డే జట్టులోకి వచ్చే ఛాన్స్ ఉంది. నితీష్ కుమార్ రెడ్డి, సాయి కిషోర్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ, ఖలీల్ అహ్మద్‌లకు కూడా అవకాశం దక్కనుంది.

**బంగ్లాదేశ్ పర్యటనకు భారత వన్డే జట్టు(అంచనా)**

సంజూ శాంసన్, రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్, సాయి సుదర్శన్, శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్, రింకూ సింగ్, అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్యా, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తీ, అర్ష్‌దీప్ సింగ్, ఆర్ సాయి కిషోర్, ప్రసిధ్ కృష్ణ, ఖలీల్ అహ్మద్.

# అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు ప్రకటించిన కోహ్లీ

కుర్రాళ్లకు అవకాశాలు దక్కాలనే తాను అంతర్జాతీయా టీ20లకు వీడ్కోలు పలికానని టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తెలిపాడు. టీ20 ప్రపంచకప్ 2026కు సన్నదమయ్యేందుకు ఆటగాళ్లకు సమయం పడుతుందని, దాంతోనే టీ20 ప్రపంచకప్ 2024 గెలవగానే తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించానని కోహ్లీ వెల్లడించాడు.

ఐపీఎల్ 2025 సీజన్‌లో విరాట్ కోహ్లీ దుమ్మురేపుతున్నాడు. నిలకడగా రాణిస్తూ ఆరెంజ్ క్యాప్ రేసులో నిలిచాడు. కోహ్లీ సూపర్ ఫామ్‌తో ఆర్‌సీబీ కూడా 7 విజయాలతో పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానంలో నిలిచింది. ప్లే ఆఫ్స్ బెర్త్‌ను ఖరారు చేసుకునేందుకు విజయం దూరంలో నిలిచింది.



తాజాగా ఆర్‌సీబీ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన విరాట్ కోహ్లీ.. అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలకడంపై స్పందించాడు. 'అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికిన తర్వాత నాకు ఏది మారినట్టు అనిపించ లేదు. కొత్త ఆటగాళ్ల కోసమే టీ20లకు వీడ్కోలు పలికాను. ప్రస్తుతం భారత్ కోసం ఆడేందుకు కొత్త తరం ఆటగాళ్లు సిద్ధంగా ఉన్నారు. వాళ్లకు సమయం ఇవ్వాలి. వాళ్లు రెండేళ్ల పాటు క్రికెట్ సైకిల్‌లో ఆడాలి, ప్రయాణించాలి. ఒత్తిడిని ఎదుర్కోవాలి, వేర్వేరు దేశాల్లో ఆడాలి, విభిన్న పరిస్థితుల్లో మ్యాచ్‌లు ఆడాలి. అప్పుడే ప్రపంచకప్ వచ్చేసరికి వాళ్లు పూర్తిగా సిద్ధమవ్వగలరు.'అని కోహ్లీ వివరించాడు.

విరాట్ కోహ్లీతో పాటు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కూడా అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికారు. టీమిండియా టీ20 జట్టును సూర్యకుమార్ యాదవ్ నడిపిస్తున్నాడు. ఐపీఎల్ 2025 సీజన్‌తో చాలా మంది కొత్త స్టార్లు వెలుగులోకి వచ్చారు. భారత జట్టు ఎంపిక సవాల్‌తో కూడుకున్న విషయమే.

ఐపీఎల్ టైటిల్ కంటే అభిమానుల ప్రేమనే ఎక్కువని విరాట్ కోహ్లీ తెలిపాడు. ఐపీఎల్‌లో కోహ్లీ గత 18 ఏళ్లుగా ఆర్‌సీబీకీ మాత్రమే ఆడుతున్నాడు."ఈ ఫ్రాంచైజీతో నాకు ఉన్న సంబంధం, పరస్పర గౌరవం వల్లే ఈ ఫ్రాంఛైజీతో కొనసాగుతున్నాను. అదే నాకు ఎంతో విలువైనవి. నాకు అభిమానుల నుంచి దక్కే ప్రేమను ఏ ట్రోఫీ కూడా సమం చేయలేదు. వాళ్ల ప్రేమ నాకు ఎంతో అమూల్యమైనది" అని కోహ్లీ చెప్పుకొచ్చాడు.



# ప్యూర్ లవ్‌స్టోరీతో..

వరలక్ష్మీ పప్పుల సమర్పణలో కనకదుర్గారావు పప్పుల నిర్మాతగా భాను దర్శకత్వంలో సరికొత్త ప్రేమకథతో ఒక చిత్రం రాబోతోంది. యువతను విపరీతంగా ఆకట్టుకునే ప్రయత్నంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇప్పటివరకు సందేశం, సామాజిక స్పృహతో సినిమాలు చేసిన దర్శకుడు భాను మొట్టమొదటిసారిగా తన పంథాను మార్చుకొని స్వచ్ఛమైన ప్రేమ కథను డైరెక్ట్ చేశారు. నలభై తొమ్మిది రోజులు నాన్‌స్టాప్‌గా షూటింగ్ జరుపుకున్న మూవీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. జూన్‌లో సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. సంగీత కుటుంబం నుండి వచ్చిన యువతరం మ్యూజిక్ డైరెక్టర్ పరిచయం కాబోతున్నాడట. అలాగే ఒక కొత్త టాలెంటెడ్ రైటర్ ఈ చిత్రానికి సంభాషణలు అందిస్తున్నారు. ఈ చిత్రంలో నటించే ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో తెలియనున్నాయి.

75 చిత్రాల్లో చైల్డ్ ఆర్టిస్‌గా చేసిన అబ్బాయి, పదహారణాల తెలుగు అమ్మాయి సినిమాలో హీరో హీరోయిన్లు. చిత్రానికి నిర్వాహణ మంత్రి రవికుమార్. ఐబిఎం ప్రొడక్షన్ హౌజ్ సంస్థలో నిర్మాత కనకదుర్గారావు పప్పుల ఎక్కడా రాజీ పడకుండా సినిమాను గుడ్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మించారు. త్వరలో ఈ చిత్ర టైటిల్ మరియు ఫస్ట్ లుక్‌ను యూనిట్ సభ్యులు విడుదల చేయబోతున్నారు.

## బ్లో అప్




## పెద్దికి కొత్త షేడ్..!

రామ్ చరణ్, జాన్వీ కపూర్ లీడ్‌రోల్స్‌లో దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న చిత్రం "పెద్ది". సూపర్ హైప్ సెట్ చేసుకున్న ప్రాజెక్టు శరవేగంగా షూట్ జరుపుకుంటుంది. ఇటీవల వచ్చిన ఫస్ట్ గ్లింప్స్‌తో వేరే లెవెల్ అనిపించుకున్న చిత్రం.. ఒక రూరల్ మాస్ స్పోర్ట్స్ డ్రామా అనే అనుకున్నారు అంతా. విజువల్స్ చూసి మరో రంగస్థలం రేంజ్‌లో చిత్రం ఉండొచ్చన్న భావనతోనే ఉన్నారు. అయితే పెద్దికి మరో షేడ్ ఉందన్న క్యూరియాసిటీ లేటెస్ట్‌గా వినిపిస్తోంది. ఓ షెడ్యూల్‌ను దర్శకుడు సానా లండన్‌లో డిజైన్ చేయడమే ఈ క్యూరియాసిటీకి కారణం. అంటే పెద్ది మ్యానియా సినిమాలో కేవలం లోకల్‌నుంచే కాకుండా ఇంటర్నేషనల్ లెవెల్లో పాకి ఉంటుందని అంచనా వేస్తున్నారు. అలాగే సినిమాలో ఇలాంటి మూమెంట్స్ డెఫినెట్‌గా ఆడియెన్స్‌కి మంచి హైని అందిస్తాయి. దర్శకుడు బుచ్చిబాబు ప్లానింగ్, విజన్ ఏ రేంజ్‌లో ఉండొచ్చన్న చర్చ మొదలైంది.



## జోష్‌లో హిట్ కలెక్షన్లు



నాని హీరోగా శైలేశ్ కొలను దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ 'హిట్ 3'. మే1న ప్రేక్షకుల ముందుకువచ్చిన సినిమా విజయాన్ని సొంతం చేసుకుంది. తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా రూ. 43 కోట్లు వసూలు చేసినట్లు నిర్మాణసంస్థ తెలిపింది. నాని కెరీర్లోనే తొలిరోజు అత్యధిక వసూళ్లు సాధించిన రెండో చిత్రంగా నిలిచింది. దేశవ్యాప్తంగానే కాకుండా ఓవర్సీస్‌లోనూ చిత్రం సత్తా చాటుతోంది. ప్రీ బుకింగ్స్‌లోనే హవా చూపించిన సినిమా విడుదల తర్వాత కూడా అదే జోష్ కొనసాగుతోంది. ఓవర్సీస్‌లో తొలిరోజే వన్ మిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరింది. ఈ వారాంతంలోనే రెండు మిలియన్ డాలర్లు వసూలు చేసే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. 'హిట్' ఫ్రాంఛైజీలో భాగంగా వచ్చిన చిత్రమే 'హిట్: ది థర్డ్ కేస్'. నాని అర్జున్ సర్కార్ పాత్రలో మరో యాంగిల్ చూపించారు. సాఫ్ట్ కనిపిస్తూనే వైలెంట్‌గా నటించారు.

**కథేంటంటే..**

అర్జున్ సర్కార్ (నాని) ఐపీఎస్ అధికారి. జమ్మూకశ్మీర్లోని హోమిసైడ్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ (హిట్)లో విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో క్రూరమైన హత్య కేసు వెలుగులోకి వస్తుంది. అది ఎవరు చేశారో పరిశోధిస్తుండగా అచ్చం అదేతరహాలో దేశవ్యాప్తంగా 13 హత్యలు జరిగిన సంగతి వెలుగులోకి వస్తుంది. దీని వెనక పెద్ద నెట్వర్క్ ఉందని అర్జున్ తెలుసుకుంటాడు. దాన్ని ఛేదించేందుకు బిహార్, గుజరాత్ తదితర ప్రాంతాలకు వెళ్తాడు. ఆ కేసు కొలిక్కి వచ్చేలోపు అర్జున్ విశాఖకి బదిలీ అవుతాడు. అక్కడికి వచ్చాక కూడా ఈ కేస్‌ని ఛేదించేందుకు ఏం చేశాడు? వరుసగా జరుగుతున్న హత్యల వెనక దాగిన చీకటి కోణాలేమిటి? వాటిని చేయిస్తున్నది ఎవరు? ఆయనకీ, మృదుల (శ్రీనిధి)కీ మధ్య ఉన్న సంబంధం ఏమిటి? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవాల్సిందే.

## బలవంతంగానైనా తప్పుకోవచ్చు



కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ తన రిటైర్మెంట్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఎప్పుడైనా బలవంతంగా సినిమాను వీడాల్సి రావచ్చని అన్నారు. తాజాగా పద్మభూషణ్ పురస్కారాన్ని అందుకున్న ఆయన ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ జీవితం ఎంతో విలువైనదన్నారు. "నేను నటననుంచి ఎప్పుడు వైదొలగుతానో ఎవరికీ తెలియదు. బలవంతంగానైనా సినిమాను వీడాల్సి రావొచ్చు. నేను ఏ విషయాన్ని తేలికగా తీసుకోకూడదనుకుంటున్నా. ప్రేక్షకులు నా నటన గురించి ఫిర్యాదు చేస్తారేమో తెలియదు కదా!. నన్ను వారంతా ఆదరిస్తున్నప్పుడే వైదొలుగుతానేమో. జీవితం చాలా విలువైనది. నేను ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. అలాగే నా స్నేహితులు, బంధువుల్లో చాలా మంది జీవితంతో పోరాటాలు చేస్తున్న వారు ఉన్నారు. వారంతా క్యాన్సరుకు చికిత్స తీసుకుంటూ జీవిస్తున్నారు. అలాంటి వారిని చూసినప్పుడు జీవితం విలువ అర్థమవుతుంది. నేను నా లైఫ్‌లోని ప్రతి క్షణాన్ని ఆస్వాదించాలనుకుంటున్నా. జీవితాన్ని సద్వినియోగం చేసుకోవాలని భావిస్తున్నాను. సమయాన్ని వృథా చేయను" అని చెప్పారు. తాను అనుకోకుండా ఇండస్ట్రీకి వచ్చినట్లు అజిత్ ఇటీవల తెలిపారు. "మనం ఒకటి అనుకుంటే విధి మనకు మరొకటి చేస్తుంది. నేను స్టార్‌గా ఎదగాలని ఇండస్ట్రీకి రాలేదు. నా అప్పులు తీర్చడానికి నటుడిని అయ్యాను. నా మొదటి సినిమా చూస్తే అందులో నా నటన భయంకరంగా ఉంటుంది. తమిళంలో కూడా నా సినిమాలకు మరొకరితో డబ్బింగ్ చెప్పించేవారు. నేను మాట్లాడే యాస బాగా లేదని ఎంతో మంది విమర్శించారు. ఇప్పటికీ కొందరు మిమిక్రీ చేసేటప్పుడు తొలినాళ్లలో నా మాటతీరును చేస్తారు. కానీ, నేను ఆ విమర్శలకు కుంగిపోలేదు. సవాలుగా తీసుకున్నాను. నిజాయతీగా పని చేశాను" అని అన్నారు.

## సీన్‌లోకి అనన్య..

అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ ప్రాజెక్టును ఇటీవల అధికారికంగా అనౌన్స్ చేశారు. అత్యంత భారీ బడ్జెట్‌తో సన్ పిక్చర్స్ బ్యానర్ ప్రొడ్యూస్ చేయనుంది. ఈ సినిమాలో బన్నీ సరసన అందాల భామ మృణాల్ ఠాకూర్ నటించబోతుందనే వార్త వినిపిస్తుంది. మరో హీరోయిన్‌గా దీపికా పదుకొనే పేరు వినిపించినా.. ఆమె నటించడం లేదన్నది తాజా వార్త.

ఆమె ప్లేస్‌లో 'లైగర్' బ్యూటీ అనన్య పాండే ఓకే చెప్పిందన్న టాక్ నడుస్తోంది. లైగర్ మూవీతో డిజాస్టర్ మూటగట్టుకున్న బ్యూటీ, బాలీవుడ్‌లో సినిమాలు చేస్తున్నా, సౌత్‌లో మాత్రం సరైన చిత్రం పడలేదు. మరి అల్లు అర్జున్ -అట్లీ బిగ్గెస్ట్ ప్రాజెక్ట్‌లో ఆమెను ఎలాంటి పాత్ర కోసం తీసుకుంటున్నారా? అనేది ఆసక్తికరంగా మారింది.



## కింగ్డమ్ నుంచి ఫస్ట్ సాంగ్

విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే జంటగా తెరకెక్కుతున్న చిత్రం 'కింగ్డమ్'. గౌతమ్ తిన్ననూరి దర్శకుడు. ఈనెల 30న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం ప్రచారాన్ని వేగవంతం చేస్తోంది. ఫస్ట్‌సాంగ్ హృదయం లోపల) ఫుల్ వీడియోను శుక్రవారం విడుదల చేసింది. కృష్ణకాంత్ సాహిత్యం అందించిన ఈ గీతాన్ని అనిరుధ్, అనుమిత ఆలపించారు. అనిరుధ్ స్వరాలు సమకూర్చారు.

